

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 7-5-2025 పేజీలు: 19


## నేటి సాయంత్రం వన్ టౌన్ ఏరియాలో

# సివిల్ మాక్ డ్రిల్



- అత్యవసర సమయాల్లో ప్రజల స్పందనపై చర్చ
- జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ వివిధ దళాధికారులు హాజరు

(విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్)

భారత్–పాకిస్తాన్ల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో పౌరులను సమాయత్తం చేయడానికి దేశవ్యాప్తంగా బుధవారం నుంచి మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విశాఖ వన్ టౌన్ ఏరియాలో బుధవారం సాయంత్రం మాక్ డిల్ నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమవుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్, అలాగే త్రివిధ దళాలకు చెందిన అధికారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కీలక సమావేశం నిర్వహించారు. ఒకవేళ యుద్ధం వస్తే పౌరులు ఏ విధంగా స్పందించాలన్న అంశంపై మార్క్ డ్రిల్ ద్వారా ప్రజలలో అవగాహన కల్పించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా కలెక్టర్ మంగళవారం నిర్వహించిన సమావేశంలో పలు అంశాలు వెల్లడించారు. ఈ డ్రిల్‌లో భాగంగా నగరంలో ఒకటవ పట్టణ పరిధి క్వీన్ మేరీ పాఠశాల పరిసరాలలో సాయంత్రం 4 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా యుద్ధ వాతావరణం క్రియేట్ చేస్తారు. సైరన్ మోతలు, కరెంటు నిలిపివేత, పౌరుల తరలింపు వంటివి చేయనున్నారని తెలిపారు. యుద్ధం జరిగితే ఎలా తమను తాము రక్షించుకోవాలనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ కసరత్తులో భాగంగా ప్రజలకు శిక్షణ, అవగాహన కల్పించడంపై సమీక్షలో ప్రధానంగా చర్చించారు. వైమానిక దాడి హెచ్చరిక సైరన్ మోగినప్పుడు ఎలా పౌరులు స్పందించాలి, విద్యుత్ సరఫరా (తరువాయి 2వ పేజీలో)




- విశాఖ సముద్ర తీరం కోతకు గురికాకుండా ప్రత్యేక ప్రాజెక్ట్
- ఎన్‌సీసీఆర్-వీతో వీఎంఆర్డీఏ ఒప్పందం
- కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకు కోతకు అడ్డుకట్ట
- రూ.200 కోట్లతో ప్రతిపాదనలు.. ప్రభుత్వానికి డీపీఆర్
- కేంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధుల మంజూరుకు అవకాశం

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

సువిశాల విశాఖ సాగర తీరం కోతకు గురై కలవరం రేపుతోంది. తీరంలోని భూభాగం సముద్ర గర్భంలో కలిసిపోతోంది. పలు చోట్ల పార్కుల రక్షణ గోడలను కూల్చేసింది. కొన్ని చోట్ల ఇసుక తెన్నులు కనిపించకుండా పోతున్నాయి. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఉష్ణ మండల తుఫాన్లు, రుతుపవనాల సీజన్‌లో వచ్చే వరదలు, సముద్ర మట్టాల పెరుగుదల, మడ అడవుల నరికివేత వంటి కారణాల వల్ల సీజన్‌తో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు కోతకు గురవుతోందని సముద్ర శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. అందమైన విశాఖ సాగరతీరం కోతకు చెక్ పెట్టేందుకు విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ) అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. సదరు సంస్థ ద్వారా కోత నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేశారు. రూ.200 కోట్లతో ప్రాజెక్టుకు రూపకల్పన చేసి డీపీఆర్‌ను ప్రభుత్వ ఆమోదం కోసం పంపించారు.

### శాస్త్రీయ పద్ధతిలో డీపీఆర్

కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకు పలు చోట్ల తీరం కోతకు గురవుతోంది. ఈ కోత నియంత్రణకు అధికారులు ఇప్పటి వరకు చేపట్టిన చర్యలు ఆశించిన స్థాయిలో ఫలితావ్వడం లేదు. గోకులం పార్కు, ఆర్కే బీచ్, కురుసుర సబ్‌మెరైన్, ఛిల్డ్రన్స్ పార్క్ ఇలా భీమిలి వరకు పలు ప్రాంతాలు ఎప్పటికప్పుడు కోతకు గురవుతూనే (తరువాయి 2వ పేజీలో)

# 21 నుంచి ఆమరణ దీక్ష చేస్తా

## పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి

- బీజేపీ వచ్చాకే స్టీల్‌ప్లాంట్ చీకట్లోకి పోయింది
- ప్రధాని మోడీకి బాబూ, పవన్‌లు సెల్యూట్ కొడుతున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్లాంట్‌కు మళ్లీ వైభవమే
- తొలగించిన 2 వేల మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి





విశాఖపట్నం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్ : విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల ఆందోళనకు మద్దతుగా ఈ నెల 21 నుంచి స్టీల్ ప్లాంట్ వద్ద ఆమరణ దీక్ష చేస్తానని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. మంగళవారం విశాఖ వచ్చిన ఆమె స్టీల్ ప్లాంట్ వద్ద జరుగుతున్న కార్మికుల దీక్షకు సంఘీభావం తెలుపుతూ నిరహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ కార్మికుల దీక్ష నేటికి 1545 రోజుకి చేరుకుందని, ఈ నెల 20 నుంచి తలపెట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందన్నారు. తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, మా ప్రాణాలు అడ్డు వేసి స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటామని హామీనిచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయంలో స్థాపించిన స్టీల్‌ప్లాంట్ అనీ...కాపాడేది కూడా కాంగ్రెస్ పార్టీనే అని కార్మికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. కేంద్రం ఇటీవల రూ. 11 వేల కోట్లు పరిహారం ఇచ్చి ఆదుకున్నాం అనేది పచ్చి అబద్ధంగా చెప్పారు. ఒక చేత్తో పరిహారం ఇచ్చి మరో చేత్తో బ్యాంక్ అప్పుల రూపేనా వెనక్కు తీసుకున్నారని ఇదేనా బీజేపీ, టీడీపీ గొప్పలు అంటూ (తరువాయి 2వ పేజీలో)

## క్రీడల్లో రాణిస్తే

# ఉజ్వల భవిష్యత్తు: హోంమంత్రి అనిత



నక్కపల్లి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన హాకీ మిని ఆస్ట్రోటర్ఫ్ కోర్ట్ .1.6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ఈ హాకీ కోర్ట్ ను హెూం మంత్రి అనిత ప్రారంభీచారు. మంగళవారం హెూం మంత్రి అనిత, ముందుగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్రీడా మైదానాన్ని ప్రారంభించి మైదానంలో క్రీడాకారులతో కలిసి హాకీ (తరువాయి 2వ పేజీలో)

# కృష్ణాపురంలో ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ కు మంత్రి కొండపల్లి శంకుస్థాపన

### రూ.100 కోట్ల విలువైన పరిశ్రమలకు అవకాశం





**పద్మనాభం, మే 6, మేజర్ న్యూస్ :** మండలంలోని కృష్ణాపురంలో ప్రతిపాదిత ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎం.ఎస్.ఎం.ఇ. కార్పొరేషన్ చైర్మన్ టి.శివశంకర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో శంకుస్థాపన చేస్తున్న మొదటి ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ కు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యావంతులైన గ్రామీణ యువత ఉపాధి కోసం దూరాలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ ల ఆలోచన చేశారని చెప్పారు. కృష్ణాపురం ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ లో రూ.100 కోట్ల విలువైన పరిశ్రమలు ఏర్పాటవుతాయని, రూ. 12.40 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. మొదటి దశలో 22 ఎకరాల్లో 163 ప్లాట్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ విధానమని, రాబోయే రెండేళ్లలో ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ ల వల్ల ఉత్తరాంధ్రలో ఉపాధి వలసలు తగ్గుతాయన్నారు. భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష అవకాశాలున్నాయని, తర్లువాడలో గూగుల్ కంపెనీ కోసం 200 ఎకరాలు సేకరిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గంటా రవితేజ, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, మండల తహశీల్దార్ కె ఆనందరావు, మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, కృష్ణాపురం సర్పంచ్ మొకర లక్ష్మి భవాని, కృష్ణాపురం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి నాయుడు, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖ అధికారులు, కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండలంలో ఉన్న ఇనాం గ్రామాలైన కృష్ణాపురం, పద్మనాభం , బి ఆర్ తాళ్లవలస గ్రామాల రైతులకు ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక కృష్ణాపురం గ్రామానికి చెందిన రైతులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా , ఆయన స్పందిస్తూ ఈ మూడు గ్రామాల రైతులకు ప్రభుత్వ పథకాలు అన్నీ అందేలా చూడాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు చెప్పగా, జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఈ మూడు గ్రామాలకు సంబంధించిన రికార్డు పనులు పూర్తయ్యాయని, త్వరలోనే రైతులందరికీ పాస్ బుక్కులు మంజూరు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమం చివర్లో ఎక్కువమంది ఎక్కడంతో స్టేజ్ కూలిపోయింది. అయితే ముందుగానే అప్రమత్తమైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరుల వ్యక్తిగత భద్రతా సిబ్బంది వారిని సురక్షితంగా స్టేజ్ నుంచి కిందకు తీసుకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నాడు. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పాండ్రంగి బ్రిడ్జి పనుల ప్రగతిని గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. 6 నుంచి 9 నెలల్లో బ్రిడ్జి పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందించుకున్నామని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

## కోతకు చెక్

ఉన్నాయి. తాజాగా ఈ కోతకు శాశ్వత పరిష్కారం కోసం వీఎంఆర్డీఏ అధికారులు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తీరం ప్రాంతంలో కోత హాట్ స్పాట్లను అధ్యయనం చేశారు. భవిష్యత్తులో కోతకు అవకాశం లేకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాల్సిన చర్యలతో సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేశారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ(ఎస్డీఎంఏ)కు, అలాగే తుది ఆమోదం కోసం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ(ఎన్డీఎంఏ)కు పంపించారు. ఈ ప్రాజెక్టుతో తీర ప్రాంతం కోతకు అవకాశం లేకుండా, తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడానికి, సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న గంగపుత్రుల జీవనోపాధి సంరక్షణను దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయ పద్ధతిలో ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది.

### రూ.200 కోట్లతో ప్రాజెక్టు

విశాఖ సాగరతీరంలో కోత నివారణకు రూ.200 కోట్లతో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. దీన్ని రెండు దశల్లో విభజించారు. అవసరమైన చోట రక్షణ గోడల నిర్మాణాలతో పాటు నిర్మాణేతర చర్యలతో కోతకు చెక్ పెట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా రూ.60 కోట్లతో భీమిలి మత్స్యకారుల పడవల ల్యాండింగ్ ప్రాంతం, మంగమారిపేట, పెదజాలారిపేట, జాలారి ఎండాడ నుంచి వాసువానిపాలెం వరకు కీలకమైన ప్రాంతాల్లో సముద్ర గోడల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. వీటిలో రూ. 60 కోట్ల వ్యయం ఉంటుంది. అలాగే రూ.25 కోట్లతో భీమిలి బీచ్ రోడ్, తోట వీధి, సబ్‌మెరైన్ మ్యూజియం సమీపంలోని రూ.25 కోట్ల వ్యయంతో రిటెన్షన్ వాల్స్‌ను ప్లాన్ చేస్తున్నారు. గోకుల్ పార్క్‌లో రూ.కోటితో గ్రోయిన్ ఏర్పాటు, రుషికొండలో రూ.10 కోట్లతో బీచ్ పోషణ, రూ.4 కోట్లతో చేపల ఉప్పాడ వద్ద దిబ్బల స్థిరీకరణ, రూ.60 కోట్లతో కోతకు గురయ్యే ప్రదేశాలలో గ్రోయిన్లను ఏర్పాటు చేయనున్నారు. అలాగే రూ.40 కోట్లతో నిర్మాణేతర చర్యలు తీసుకోనున్నారు. తీరప్రాంత వృక్ష సంపద నిర్వహణ, షెల్టర్ బెల్ట్స్ సృష్టి, సహజ వాతావరణ బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు.

## 21 నుంచి ఆమరణ దీక్ష చేస్తా

మండిపడ్డారు. 2021 జనవరిలో ప్రైవేటీకరణ అంటూ నిర్ణయం తీసుకున్నారని, అప్పటి నుంచి ఉద్యమం కొనసాగుతూనే ఉందని, ఎన్ని అడ్డంకులు వచ్చినా బలంగా, దృఢ నిశ్చయంతో దీక్ష సాగుతుందన్నారు. 2014 నుంచి అధికారంలో ఉన్నది కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమేనని, అంతకు ముందు అంటే 2014 వరకు వైజాగ్ స్టీల్ కాంగ్రెస్ హయంలో ఒక వెలుగు వెలిగిందని చెప్పారు. అదానీ కి మేలు చేసేందుకు స్టీల్ ప్లాంట్ ను చంపేస్తున్నారని, అదానీకి అప్ప జెప్పే కుట్ర బీజేపీ చేస్తుందని, నిస్సిగ్గుగా స్టీల్ ప్లాంట్ ను అమ్మాలని చూస్తుందని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల గర్వకారణం, విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ చెప్పుకొచ్చారు. గత 6 నెలలుగా కార్మికులను తొలగించే ప్రక్రియ వేగంగా సాగుతుందని,. కాంగ్రెస్ హయంలో ప్లాంట్ లో 34 వేల మంది ఉద్యోగులు ఉండే వాళ్ళు అని గుర్తు చేశారు. ఈ 11 ఏళ్లలో కారణం లేకుండా ఉద్యోగులను తొలగిస్తున్నారని, వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారని, ఇప్పుడు ప్లాంట్ లో 20 వేల మంది మాత్రమే ఉద్యోగులున్నారని చెప్పారు. ఈ మధ్య 15 వందల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారని, పక్కనే ఉన్న గంగవరం పోర్ట్ అదానీ చేతిలో ఉందని, గంగవరం పోర్ట్ లో ప్రభుత్వ వాటా 10 శాతం ఉండేదన్నారు. జగన్ హయంలో రాష్ట్ర వాటాను 600 కోట్లకు అమ్మేశాడని ఆరోపించారు. ఇప్పుడు బీజేపీ అజెండా స్టీల్ ప్లాంట్ భూములను అదానీ కి అప్పగించడమేనని నొక్కి చెప్పారు. అందుకే ఉద్యోగులను సైలెంట్ గా తొలగిస్తున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ఆస్తుల విలువ రూ. 4 లక్షల కోట్లు ఉంటే అప్పనంగా కారు చౌకగా అదానీకి అందించాలని కేంద్రం చూస్తోందని దుయ్యబట్టారు. వైజాగ్ స్టీల్ ను హ్యాండీ క్యాప్ చేయాలని ఈ కుట్రలకు తెరదీశారని , వైజాగ్ స్టీల్ పై మోడీ అజెండా సైలెంట్ కిల్లింగ్ అని, అందుకే రా మెటీరియల్ ఇవ్వకుండా కుట్ర జరుగుతుందన్నారు. ఎక్కువ ధరకు ముడి సరుకు ఇప్పిస్తు, స్టీల్ ప్లాంట్ పై భరించలేనంతగా ఆర్థిక భారం మోపుతున్నారని, కేంద్ర మంత్రులు ప్రైవేటీకరణ లేదంటూనే కేంద్ర ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు మాత్రం ప్రైవేటీకరణ నిర్ణయంలో మార్పు లేదు అంటారని ఇదెక్కడి ధోరణి అంటూ మండిపడ్డారు. ఒక చేత్తో నిధులు రూ. 11 వేల కోట్లు ఇచ్చారని, అదంతా మొత్తం అప్పుల కింద వెనక్కు తీసుకున్నారని, రూ. 8 వేల కోట్లు వస్తే వెంటనే బ్యాంక్ అప్పులు తీర్చరంట అంటూ విమర్శించారు. ఇంకో 3 వేల కోట్లు కార్మికులను తగ్గిస్తే ఇస్తారని కండీషన్ పెట్టారట ఇదెక్కడి న్యాయం అంటూ మండిపడ్డారు. మరి పరిహారం ఇచ్చి ఆదుకున్నాం అని ఎందుకు గొప్పలు చెప్తారు? అమరావతి సభలో మోడీ కి చంద్రబాబు ధన్యవాదాలు చెప్పారు..ఆ సభ వేదికగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని ఎందుకు అడగలేదు అని ప్రశ్నించారు. మీరు మీరు గొప్పలు చెప్పుకుంటే సరిపోతుందా...వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఒప్పుకునేది లేదన్నారు. మా ప్రాణాలు అడ్డు పెట్టైనా స్టీల్ ప్లాంట్ కాపాడుకుంటాం... ఇది కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ప్లాంట్...కాపాడేది కూడా కాంగ్రెస్ పార్టీ నే... మోడీ నీ, చంద్రబాబు ను, పవన్ కళ్యాణ్ ను హెచ్చరిస్తున్నాం... స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 2 వేల మందిని వెంటనే విధుల్లో తీసుకోవాలి.. ఇంకో 3 వేల మందిని తీయాలని కుట్ర చేస్తున్నారు. ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలి అంటూ డిమాండ్ చేశారు., ఈ నెల 20 నుంచి తలపెట్టిన సమ్మెకు కాంగ్రెస్ మద్దతు ఉంటుందని, కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే 21 న ఇదే స్టీల్ ప్లాంట్ వద్ద ఆమరణ నిరహార దీక్ష కు దిగుతాం అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా డీసీసీ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మరాజు, ఉత్తరాంధ్ర జిల్లాల డిసిసి అధ్యక్షులు, విశాఖ జిల్లా సమన్వయకర్తలు, ఏపీసిసి జనరల్ సెక్రటరీ గాదం మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, స్టీల్ ప్లాంట్ పోరాట కమిటీ సభ్యులు ఆదినారాయణ అయోధ్య రామిరెడ్డి, కేసన్, స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## సివిల్ మాక్ డ్రిల్

నిలిచిపోయినప్పుడు (బ్లాక్ అవుట్) తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స కోసం ఇళ్లలో ఉంచుకోవాల్సిన అత్యవసర వస్తువులు, మందుల గురించి ప్రజలకు వివరించాలని సమావేశంలో సూచించారు. శత్రుదాడుల సమయంలో పౌరులు, విద్యార్థులకు స్వీయ రక్షణలో శిక్షణ ఇవ్వడం, క్రాష్ బ్లాక్ అవుట్ చర్యలను అమలు చేయడం, కీలకమైన మౌలిక సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేసుకోవడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. యుద్ధ సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లే ప్రణాళికలను నవీకరించడం, రిహార్సల్ చేయడం ఈ డ్రిల్ ముఖ్య ఉద్దేశాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, మాజీ ఎమ్మెల్సీ పీ వి ఎన్ మాధవ్, ఎన్డీఆర్ఎఫ్ ,ఆర్మీ, నేవి, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఎడ్యుకేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉజ్వాల భవిష్యత్తు: మంత్రి అనిత

ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హెూం మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చదువుకి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో క్రీడాకారుల ఆటలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తుందని దీనికి నిదర్శనమే ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించడమే అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి లోకేష్, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని విద్యార్థులు చదువులోని ఇటు ఆటలోని రాణించి తల్లిదండ్రులకు మీ ఊరుకు పేరు తీసుకురావాలని కోరుతున్నాం అన్నారు. ఇప్పటికే డీఎస్సీలో ఈ క్రీడా కోటా రిజర్వేషన్ అమల్లోకి వచ్చిందని భవిష్యత్తులో కూడా క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని మంత్రి అనిత అన్నారు. ఈ హాకీ టర్ఫ్ కోర్ట్ కి గ్రౌండ్‌లో వాటర్, కరెంట్ సమస్యలను తక్షణమే పరిష్కరించామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసిన కోచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ విభాగంలో పనిచేస్తూనే క్రీడాకారులను తయారుచేస్తున్న సూరిబాబు స్ఫూర్తిదాయకం అని అభినందించారు. నక్కపల్లిలో హాకీ కోర్టు ఏర్పాటు చాలా సంతోషకరమని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమస్యలతో ధైర్యంగా ఎదుర్కోగల శక్తి వారి వద్ద ఉంటుందని చెప్పారు. తల్లిదండ్రులు ఆవిధంగా పిల్లలను తీర్చిదిద్దాలని ఆమె అన్నారు. నక్కపల్లికి చెందిన 30 మంది క్రీడాకారులు వివిధ రాష్ట్రాల్లో రాణిస్తున్నారని గ్రామానికి చెందిన కొందరికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో నక్కపల్లి 'హాకీ నక్కపల్లి'గా పేరు తెచ్చుకోవచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, పాయకరావుపేట నియోజకవర్గం లో స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ పరంగా ప్రయత్నాలు జరుచున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, ఎమ్మార్వో నరసింహ మూర్తి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి మండలం మండల ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నగేష్,మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, కొప్పిశెట్టి బుజ్జి, కురందాసు నూకరాజు, కోసూరు శీను, పోలినాటి నానాజీ, బిఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ సూరిబాబు, కోచ్ రాంబాబు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నాగేశ్వరావు, ఎంఈఓ నరేష్, వేమగిరి నూకరాజు, హై స్కూల్ హెచ్ఎం, రాణి లలిత, పిడి. బిబి, స్కూల్ చైర్మన్ అడ్డూరి శీను, అడ్డూరి లోవరాజు, వార్డు సభ్యులు కొల్నాటి నాగమణి, నానాజీ, కొండబాబు, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు .




## హరిపాలెం బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న దృశ్యం



అచ్యుతాపురం మే 6 మేజర్ న్యూస్..అచ్చుతాపురం నుంచి అనకాపల్లి వెళ్లే రోడ్డు  మార్గం మధ్యలో గల గ్రామ సమీపం లో ఉన్న ఆవ కాలవ.. బ్రిడ్జి పనులను..పరిశీలించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్  కృష్ణన్ మరియు ఎలమంచిలి నియోజవర్గం.ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ . కాంక్రీట్ వాల్ పనులను పరిశీలించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా నిర్మించాలని కాంట్రాక్టర్కు, అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు  తదితరులు పాల్గొన్నారు...

## సిఐటియు దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు

### సీఐటీయూ ఆర్. రాము



అచ్యుతాపురం మే 6 మేజర్ న్యూస్..మే 20న జరిగే సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొంటారని ఈరోజు అచ్చుతాపురం, హరిపాలెం ప్రాథమిక వైద్యశాల  వైద్యాధికారులకు సమ్మె నోటీసు లు అందజేయడం జరిగింది .సందర్భంగా మంగమ్మ ,సూరి లక్ష్మి మాట్లాడుతూ ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని న్యాయబద్ధ మైన సౌకర్యాలు కల్పించాలని ఈనెల 20వ తేదీన జరిగే  సమ్మెలో ఆశ కార్మికులు పాల్గొని జయప్రదం చేస్తామని తెలిపారు.

## పార్కులను ధ్వంసం చేసిన

# గుర్తుతెలియని వ్యక్తులు



అచ్యుతాపురం మే 6 మేజర్ న్యూస్. ఎలమంచిలి నియోజవర్గం రాంబిల్లి మండలం మండలంలో పంచాయతీలో గ్రామ ప్రజలు ఉదయాన్నే కూర్చున్న పార్కు ఇక మనకు లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 50 సంవత్సరాల క్రితం నుంచి తాతలు ముత్తాతలు ప్రారంభించే పంచాయతీ పరిధిలో ఉన్న ఈ పార్కును నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు

## ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన

# జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్  ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

అచ్యుతాపురం మే 6 మేజర్ న్యూస్.. అచ్యుతాపురం మండలంలో అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా డిజిటల్ లైబ్రరీ లోఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మరియు..ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ లాలం భవాని భాస్కర్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ..బీసీ కార్పొరేషన్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో మహిళల సంరక్షణ ధ్యేయంగా వారికి స్వయం ఉపాధి కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలలోశిక్షణలో మెరుగైన ప్రతిభ కనబరచిన వారిని కి ఎంబ్రాయిడింగ్ సెక్షన్ లో కూడా శిక్షను ఇప్పించి. మన.నియోజకవర్గంలో  బ్రాండిక్స్ లాంటి పెద్ద కంపెనిలలో అవకాశం కల్పించడం..మహిళలు అందరిని ప్రయోజకులుగా చూడాలన్నదే నా ఉద్దేశం అని తెలియజేస్తూ..దీంట్లో భాగంగా ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తా అన్నారు మహిళలకు పెద్దపీట వేస్తూ ఎలమంచిలి నియోజవర్గ అభివృద్ధిలో భాగంగా పలు ప్రాంతాల్లో కుట్టు మిషన్ శిక్షణ టైలరింగ్ కేంద్రాలను ఆ యొక్క గ్రామ నాయకులతో ప్రారంభించడం జరిగినది.మహిళలందరికీ వృత్తి నైపుణ్యంలో



శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాలలో 90 రోజులు పాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టుమిషన్ కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.. .ఈ కార్యక్రమంలో అధికారులు .ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు  తదిరులు పాల్గొన్నారు..

## నేర విచారణలో ఫోరెన్సిక్

# ఆధారాల పాత్ర కీలకం

### - డీఐజీ గోపీనాథ్ జట్టి.




అనకాపల్లి, మే 6, మేజర్ న్యూస్: నేరాల దర్యాప్తులో ఆధునిక, శాస్త్రీయ విధానాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, అనకాపల్లి పట్టణంలోని శంకరన్ జీవీఎంసీ హాల్లో (గుండాల జంక్షన్) జిల్లా పోలీసులు ఒకరోజు సమీక్షా సమావేశం, శిక్షణా వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన నిర్వహించారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ముఖ్య అతిథిగా హాజరై, నేరస్థలాల్లో ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, నిర్వహణ, 'చైన్ ఆఫ్ కస్టడీ' పాటించాల్సిన విధానాలను అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాధితులకు న్యాయం జరగాలంటే, దర్యాప్తు అధికారులు, ఫోరెన్సిక్ వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ శిక్షణ ద్వారా నిందితులకు తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎఫ్.ఎస్.ఎల్ డైరెక్టర్ పాల్ రాజు మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం దర్యాప్తు నాణ్యతను పెంచడంలో దోహదపడుతుందన్నారు. ఫోరెన్సిక్ నిపుణుల సూచనలు, మార్గదర్శకాలు అధికారులకు ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. వర్క్‌షాప్‌లో నార్కోటిక్స్, మత్తు పదార్థాలు, విషపదార్థాలు (టాక్సికాలజీ), డిజిటల్ ఆధారాలు, సైబర్ నేరాల పరికరాలు, ఆడియో-వీడియో ఫుటేజ్, డీఎన్ఏ, రక్త నమూనాలు, మానవ అవయవాలు వంటి ఆధారాల సేకరణ, ప్యాకింగ్, భద్రపరచే విధానంపై శిక్షణ ఇచ్చారు. సంబంధిత ఆధారాలతో పాటు పంపించాల్సిన డాక్యుమెంటేషన్ గురించి కూడా సూచనలు అందించారు. ఈ శిక్షణను ఆర్.ఎఫ్.ఎస్.ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.నాగరాజు, శాస్త్రీయ సహాయకులు ఎం.రాంబాబు, పి.వి.ఎస్.బి.చలపతి, ఇ.కిరణ్ కుమార్‌లు నిర్వహించారు. వారు అధికారుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, ఫోరెన్సిక్ వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, విజయ, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, జిల్లా సీఐలు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

### ఉపాధి పథక వేతనదారులు

## సోలార్ రూఫ్ టాప్ లు అమర్చుకోవాలి



రావికమతం  మే 6మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకం వేతన దారులు  ఇంటి పైకప్పులకు సోలార్ రూఫ్ టాప్ లను అమర్చుకోవాలని ఎండిఓ కే వెంకన్న బాబు పిలుపునిచ్చారు. మండలంలో కొమిర గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను  మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు  విద్యుత్తు వినియోగం  పెరుగుతు న్నందున  దీనికి తగిన రీతిలో  జల, థర్మల్ విద్యుత్  ఉత్పత్తి పరగడం సాధ్యం కాదన్నారు. ఈ కారణంగా భారత ప్రభుత్వం ముందుచూపుతో సౌర విద్యుత్  వినియోగం పై ప్రజలకు అవగాహన  కల్పిస్తుందని వివరించారు. దీనిలో భాగంగా ప్రభుత్వమే  ఇళ్ల పై కప్పులకు సోలార్ రూఫ్ టాప్ లను అమర్చుకొనుటకు రాయితీ కూడా ప్రకటించిందని చెప్పారు. ఎస్సీ ఎస్టీ  వర్గాలకు సోలార్ రూఫ్ టాప్  యూనిట్ పూర్తిగా ఉచితంగా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇతర వర్గాలకు 50 శాతం  రాయితీపై సోలార్ రూఫ్ టాప్  లు మంజూరు చేయుటకు సిద్ధంగా ఉందన్నారు. ఆసక్తి ఉన్నవారు  పోస్ట్ ఆఫీస్ లో విద్యుత్ కార్యాలయంలో  పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.  ఈ యూనిట్ ద్వారా  ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుత్ కూడా  ప్రభుత్వం  కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉందన్నారు.

## సమ్మెకు సిద్ధమైన ఆశా కార్యకర్తలు



రావికమతం మే 6 మేజర్ న్యూస్ :  వేతనాలు పెంచాలన్న ప్రధాన డిమాండ్ తో సమ్మెకు వెళుతున్నామని మంగళవారం వైద్యాధికారి శ్రీనివాస్ కు నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ సంఘ రాష్ట్ర కార్యదర్శి  వజ్రపు సత్యవతి మాట్లాడుతూ  రాత్రి, పగలు తేడా లేకుండా  పనిచేస్తున్నప్పటికీ తమకు నామమాత్రపు  వేతనాలు మాత్రమే  ప్రభుత్వం ఇస్తుందన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని  గత కొంతకాలంగా వివిధ రకాలుగా నిరసనలు తెలియజేసిన సందర్భాలలో  వేతనాలు పెంచుతామని  ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.  ఈ కారణంగా  గత్యంతరం లేని పరిస్థితిలో  వేతనాలు పెంపుతో పాటు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమావేశాలకు హాజరయ్యే తమకు టీఏడీఏలు ఇవ్వాలని, బీమా సౌకర్యం  కల్పించాలని, తదితర డిమాండ్లతో  మే 20 న ఒక్క రోజు సమ్మె చేస్తున్నామని  తెలిపారు.

## మెరుగైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలి



**నెల్లిమర్ల, మే 6, మేజర్ న్యూస్:** మెరుగైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని తహశీల్దార్ సుదర్శన రావు కోరారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యా లయంలో మంగళవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతని ఓటరుగా చేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులతో ఓటరు నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులపై చర్చించారు. అవసరమైతే పోలింగ్ కేంద్రాల మార్పు కోసం అన్ని పార్టీల నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్, కార్యదర్శి చందక గోవిందరావు, జనసేన నాయకులు కరిమజ్జి గోవిందరావు, పతివాడ అచ్చింనాయుడు, సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**నెల్లిమర్ల, మే 6, మేజర్ న్యూస్:** విద్యార్థులు మాదక ద్రవ్యాలు వినియోగించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ అన్నారు. మిమ్స్ మెడికల్ కళాశాల డీన్ లక్ష్మి కుమార్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మిమ్స్ మెయిన్ గేట్ నుంచి నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ మద్యం, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండి చక్కగా చదువుకుని బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ సిహెచ్ రఘురాం, ఎస్ఐ బి రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది నీ కించ పరిచే ఎం. ల్. హెచ్.పి లను తక్షణమే తొలగించండి:

## ఎంఎల్‌హెచ్‌పిలను విధులు నుంచి తొలగించాలి




**తెర్లాం మే 6 మేజర్ న్యూస్:** సచివాలయం లో పని చేస్తున్న ఎం. ఎల్. హెచ్.పి లను తక్షణమే విధులు నుంచి తొలగించాలని తెర్లాం పెరుమాలి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఎ.ఎన్.ఎం.లు ఆశావర్కర్లు ఆయా ఆసుపత్రుల ఎదుట తీవ్ర నిరసన గళం వినిపించారు. మంగళ వారం జరిగిన నిరసన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో నియమించిన ఎం. ఎల్. హెచ్.పి లు వారికి ఏమి తెలుసునని విర్రవీగతూ కించ పరిచే విధంగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. వారు ఎంట్రీ చేస్తున్న దొంగ ఓ.పి.లపై విచారణ చేపట్టాలన్నారు. వారు హెడ్ క్వార్టర్ లో ఉండకుండా విధులు నిర్వహిస్తూ ఇష్టమైన రీతిలో విధులు చేపడుతున్న వారి పైన సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. ఎ. బి. సి. డి.లు రా వ ని ఉద్యోగం చేస్తున్న ఆశాలపైన ఎ. ఎన్.ఎం.లను విమసించే స్థాయి వారికి ఎక్కడదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అలాగే మేము చేస్తున్న పనికి వారికి ఇన్సెంటివ్ ఇవ్వడాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు విజయ వంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వారిని తొలగించ క పోతే అంచెలంచెలుగా ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. కార్య క్రమంలో వైద్య అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్య క్రమం లో వారితో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతులు సేంద్రీయ ఎరువులను వినియోగించాలి



**నెల్లిమర్ల, మే 6, మేజర్ న్యూస్:** రైతులు రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను వినియోగించాలని ప్రకృతి వ్యవసాయం ప్రాంతీయ శిక్షణ అధికారి ప్రకాష్ వెల్లడించారు. నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లిలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రకాష్ మాట్లాడుతూ నవధాన్యాలు, పచ్చిరొట్ట సాగుతో నేల సారవంతమవుతుందని చెప్పారు. ఆ పంటలను పూత దశలో కలియ దున్నడం వల్ల కలుపు సమస్య తగ్గుతుందని చెప్పారు. నవధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు రైతుభరోసా కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ ఓ వ్యవసాయ అధికారి టి సంగీత, మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ, ఎఇఓ శ్యామ్ కుమార్, విఎఎ శివకుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట లక్ష్మి, లక్ష్మీ, ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు పాల్గొన్నారు.

## లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన నాగార్జున



**చీపురుపల్లి మే 6 మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున మంగళవారం అమరావతిలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల నాగార్జునకు ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ గా ఎంపిక చేసినందుకు లోకేష్ కు నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి పని చేయాలని, పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని నాగార్జునకు లోకేష్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలు, ఇతర అంశాలపై ఇద్దరు చర్చించారు.




## గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల్లో మళ్లీ ప్రమాదాలు జరగకూడదు

### జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం కలెక్టరేట్ , మే 6, మేజర్ న్యూస్:** జిల్లాలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టుగా గుర్తించిన బ్లాక్ స్పాట్ ప్రదేశాల్లో తదుపరి మరో ప్రమాదం జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వ శాఖలపై వుందని, ఆ దిశగా ఆయా శాఖలు చేపట్టాల్సిన కార్యాచరణపై నివేదిక రూపొందించి రెండు రోజుల్లో సమర్పించాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్. సేతుమాధవన్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లాలో రోడ్డు భద్రతకు, ప్రమాదాలను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. జిల్లాలో పోలీసు, రోడ్లు భవనాల శాఖలు సంయుక్తంగా తరచు ప్రమాదాలు జరిగే 48 బ్లాక్ స్పాట్‌లను గుర్తించామని రోడ్డుభద్రత కమిటీ కన్వీనర్, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఇ. కాంతిమతి తెలిపారు. ఈ ప్రాంతాల్లో రోడ్లలో వున్న లోపాలను గుర్తించి వివిధ ప్రభుత్వ శాఖలు మళ్లీ ప్రమాదాలు సంభవించకుండా చేపట్టాల్సిన చర్యలు, అక్కడ రోడ్లలో చేపట్టాల్సిన సాంకేతిక మార్పులపై కార్యాచరణ రూపొందించాలన్నారు.

జాతీయ రహదారులపై రేడియంతో స్టిక్కరింగ్ చేయకపోవడం వల్ల రాత్రివేళల్లో ప్రమాదాలకు కారణమవుతున్నాయని పోలీసు శాఖ అధికారులు వివరించారు. స్పీడ్ బ్రేకర్లు వేసిన చోట్ల రేడియంతో గుర్తులు వేయకపోవడం వల్ల రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు వాటిని గుర్తించలేక ప్రమాదాలకు లోనవుతున్నారని దీనిని సరిచేయాలని రోడ్డు భద్రత కమిటీ సభ్యులు మజ్జి అప్పారావు కోరారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా కార్యాచరణ నివేదికలు అందజేయని ప్రభుత్వ శాఖలకు ఛార్జిమెమోలు జారీ చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉపరవాణా కమిషనర్ మణికుమార్, రోడ్లు భవనాలశాఖ ఇ.ఇ. జేమ్స్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. పద్మశ్రీరాణి, జిల్లా ప్రజారవాణా అధికారి నారాయణ, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి మే 6, మేజర్ న్యూస్:** మండలంలోని బాడంగి గజరాయిని వలసలో ఈనెల 5 నుండి 8 మరియు 12 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నటువంటి ఆధార్ నమోదును ఇంతవరకు ఆధార్ నమోదు చేయనటువంటి 0 నుండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ చేయించాలి వారి తల్లిదండ్రులు ఆధార్ నమోదును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన పిన్నవలస సచివాలయంలో, బాడంగి-2లో నిర్వహించబడుతున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను ఆకస్మాత్తుగా సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మన మండలంలో ఇంకా 66 మంది చిన్నారులు ఆధార్ నమోదు చేయాల్సి ఉందని నిన్న సోమవారం మరియు ఈ రోజు కలిసి కేవలం 6 మంది పిల్లలు మాత్రమే ఆధార్ ఎన్రోల్‌మెంట్ చేసుకున్నారని ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు దయచేసి మా అభ్యర్థనను గమనించి, ప్రణాళిక ప్రకారం మేము రూపొందించిన షెడ్యూల్‌కు అనుగుణంగా పిల్లలందరికి ఆధార్ నమోదు చేయించాలని మీ పిల్లల భవిష్యత్ కు ఇది అత్యంత అవసరం అని ఆయన అన్నారు అదే సమయంలో, ఇప్పటికే ఆధార్ నమోదు చేసిన వారు తమ సమాచారం అంగన్వాడీ టీచర్ వద్ద ఉన్న “పోషణ అభియాన్ యాప్” లో అప్డేట్ చేయాలని నమోదు అవసరమున్న పిల్లల సంఖ్యను తగ్గించగలమన్న ఆశ ఉంది. కావున ఆధార్ చేసించిన తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ అప్డేట్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన అన్నారు




## కురిగాం పి హెచ్ సి ఆశా వర్కర్లు సమ్మె నోటీస్



కొత్తూరు మే 06(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిది లో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ఈనెల 20 నుండి దేశ వ్యాప్త సమ్మె లో పాల్గొంటున్నట్లు మెడికల్ ఆఫీసర్ పెద్దిన ప్రసన్న కుమార్ కు నోటీస్ ఇచ్చారు.ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో భాగస్వామ్యులు అవుతున్నట్లు ఆశావర్కర్లు యూనియన్ నాయకులు యస్ గౌరమ్మ, కె జోత్స్న , పి జయలక్ష్మి , తెలియ జేశారు. కేంద్రప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని,జీతాలు పెంపుదల, గ్రూపు ఇన్సూరెన్స్ , తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని ఆశావర్కర్ల సంఘం డిమాండ్ చేసింది.ఆశావర్కర్లు సమస్యలు పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం గా వ్యవహ రిస్తున్నాయని సిపియం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ప్రస్తుతం సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చేయాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,జగదాంబ, లక్ష్మీ,సుశీలమ్మ , రమణమ్మ, పద్మ , నిర్మల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మహాభారతంపై విద్యార్థులకు అవగాహన



మెలియాపుట్టి. మే 6. మేజర్ న్యూస్....

మహాభారతం, రామాయణం , పురాణాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని గ్రంథాలయ అధికారి అనురాధ తెలిపారు. మంగళవారం మెలియాపుట్టి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యార్థులకు రామాయణం భారతం పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే భక్తి భావం కలిగి ఉండాలని రామాయణం, మహాభారతం ఇతర పురాణాలపై అవగాహన పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రియాంక, బాలు ,నాగరాజు ,మణికంఠ, హేమలత తదితరులు ఉన్నారు.

## 9న మెగా జాబ్ మేళా యువతకు కలెక్టర్ పిలుపు



నరసన్నపేట, మే 6 మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మే 9 (శుక్రవారం)న ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించనున్నారు.ఈ మేళాలో దాదాపు 12 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని 615 ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీఫార్మసీ చదివిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగులు అర్హులని కలెక్టర్ తెలిపారుఅభ్యర్థులు తప్పనిసరిగా వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలిసి ఉదయం 9 గంటలకు మేళా ప్రాంగణానికి రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు.అంతేకాక, మరిన్ని వివరాలకు 99499 00672, 94932 90012 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

మెలియాపుట్టి. మే 6.మేజర్ న్యూస్....

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రానా ఈశ్వరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మెలియాపుట్టి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండలసర్వసభ్య సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పరశురాంపురం,హీరాపురం గ్రామము కు జల జీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ ఈశ్వరరావు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ కు ,ప్రజాప్రతినిధులకు సమావేశాలకు పిలవకుండా అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రోటోకాల్ ఉల్లంఘిస్తున్నారని సర్పంచ్ ఈశ్వరరావు అధికారులు తీరుపై మండిపడ్డారు. పెద్ద పద్మాపురం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మెలియాపుట్టి చింతల గాదింగల చెరువుకు నీరు మళ్లించి రైతులకు సాగునీరు అందించాలని మెలియాపుట్టి ఎంపీటీసీ ప్రతినిధి పోలాకి జయమునిరావు కోరారు. వసుంధరకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో అభివృద్ధి కుంటిపడుతుందని వెంటనే రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని వసుంధర ఎంపిటిసి సలాన చిట్టి కోరారు. మండలంలో రైతుల పొలాల నుండి మట్టి నమూనాలు సేకరిస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడును సాధించుకోవాలన్నారు. అలాగే 50 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రైతులకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ




పొలాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటుకు ముందుకు వస్తే ప్రభుత్వమే ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తుందన్నారు. అలాగే అన్ని గ్రామాలలో పశువులు త్రాగుటకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పండా, వైస్ ఎంపీపీలు పాడి అప్పారావు, సవర ఆది నాయుడు, ఉదయ్,డిటి. ఎస్ ప్రసాదరావు, ఉపాధి ఏపీఓ రవి, ఎంఈఓ ఎస్. దేవేంద్రరావు, పద్మనాభరావు,ఏవో. దాన కర్ణుడు, వైద్యాధికారి గ్రీష్మ, పలువురు అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జయకృష్ణ తో సిరిపురం భేటీ



కొత్తూరు మే 06(మేజర్ న్యూస్) పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయ కృష్ణ ను ఆయన తన క్యాంపు కార్యాలయం లో మంగళవారం శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. కూటమి రాజకీయ పరిస్థితుల పై కొద్దిసేపు చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలు పై మాట్లాడినట్లు సమాచారం. అంతకు ముందు సీనియర్ జర్నలిస్ట్ కలిశెట్టి వెంకట రమణ మూర్తి ని కుటుంబస్తులను సిరిపురం పరామర్శించారు. జర్నలిస్ట్ రమణమూర్తి సతీమణి అనారోగ్యం తో ఇటీవల మృతి చెందడం తో భామిని మండలం బిల్లుమడ వెళ్లి పరామరించారు. ఆయన వెంట కొత్తూరు మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ఉన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యేకు వినతి..



నరసన్నపేట మే 6 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండలం జమ్ము పంచాయతీ గడ్డయ్యపేట వద్ద నూతనంగా ఏర్పడిన కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి మంగళవారం వినపత్రం అందించిన కాలనీ వాసులు. కాలనీలో ప్రధానంగా త్రాగునీరు సమస్య తీవ్రంగా ఉందని, సుమారు 1200 గృహాలు కలిగిన ఈ ప్రాంతానికి స్మశాన వాటిక సమస్యగా మారిందని, స్మశాన స్థలం మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అంతర్గత రహదారులు నిర్మాణానికి చర్యలు చేపట్టవలసిందిగా, కాలనీలో దేవాలయ నిర్మాణానికి సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేసిన కాలనీవాసులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో కాలనీ ప్రాంతాన్ని సందర్శించి, ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## బీసీ రుణాల మంజూరులో అవకతవకలు

మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్.



నరసన్నపేట మే 6 మేజర్ న్యూస్: బీసీ రుణాల మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయని,కూటమి నేతలు జేబులు నింపుకుం టున్నారని, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని పరిశీలించి న్యాయం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైసిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ, బీసీ రుణ మంజూరులో జరుగుతున్న అవినీతి కూటమినేతలకు ఆదాయ మార్గమైం దన్నారు. మహిళా కుట్టు మిషన్ల పంపిణీలో భారీ అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వైసీపీ బీసీ సంఘ ప్రతినిధులు స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ప్రతినిధులు , జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు ఎంపీపీలు , సర్పంచ్లు , ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నాఖు

## మూడు వికెట్ల తేడాతో ల
## కళింగపట్నం జట్టు విజయం



ఆమదాలవలస, మే 6, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టీ- 20 క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో మంగళవారం వీరఘట్టం - కళింగపట్నం జట్లు మధ్య జరిగింది. వీరఘట్టం జట్టుపై కళింగపట్నం జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ సీఎంసిసి ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ నేతృత్వంలో ఇరు జట్లను పరిచయం చేసుకుని టాస్ వేశారు. టాస్ గెలిచి మొదటి బ్యాటింగ్ చేసిన వీరఘట్టం నిర్ణీత 20 ఓవర్లలో 168 పరుగులు చేశారు. తరువాత బాటింగ్ చేసిన కళింగపట్నం జట్టు నిర్ణీత లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో 169 పరుగులు లక్ష్యాన్ని అధిగమించారు. ఇరుజట్లు హెరా హోరీగా పోరు సాగింది. ఉత్కంఠ పోరులో వీరఘట్టం ప్రత్యర్థుల పై కళింగపట్నం విజయం సాధించింది. ఈ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి డాక్టర్స్ సెల్ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు, డాక్టర్ చాపర సుధాకర్ విజేతలను అభినందించారు

## తాగునీరు, వీధి దీపాల నిర్వహణలో
# ఇబ్బందులు ఉండకూడదు: మేయర్



**విశాఖపట్నం, మే 6 (మేజర్ న్యూస్):** ప్రజలకు అందించే తాగునీరు, వీధి దీపాల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్ లో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు కె.శివప్రసాద్ రాజు ఇతర ఇంజనీరింగ్ అధికారులతో నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర ప్రజలకు ప్రధాన నీటి వనరులు ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు, ఏ ఏ రిజర్వాయర్ నుండి ఎంత నీరు సరఫరా నగరానికి వస్తుందని, ఎన్ని పంప్ హౌస్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ నీటి సరఫరా నిర్వహణ ఖర్చులు అధికంగా ఉన్నందున, జివిఎంసి కి పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థల నుండి రావలసిన పెండింగ్ బల్క్ నీటి చార్జీల వసూలు పై దృష్టి సారించి వారికి నోటీసులు ఇచ్చి అవి సకాలంలో వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. స్టీల్ ప్లాంట్ నుండి రావలిసిన పెండింగు నీటి చార్జీల వసూలపై దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. నీటి చౌర్యం లేకుండా బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, తాగునీటి పంపింగ్ హౌస్ వద్ద పరిశుభ్రత తో పాటు, నీటి నాణ్యత పరీక్షలు నిత్యం జరపాలని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. నీటి ఎద్దడిని అరికట్టేందుకు నీటి ట్యాంకుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా వేస్తున్న తాగునీటి పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పైప్లైన్లు ఏ ఏ ప్రాంతాల్లో వేస్తున్నారని ఆరాతీశారు. ఇప్పటికే పైప్ లైన్ల పనులు ఆలస్యం అయినట్లు ఫిర్యాదులు వస్తున్నందున సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత కాంట్రాక్టర్ చే నెల రోజుల్లో పనులు పూర్తి చేయించాలని జీవీఎంసీ తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు కెవిఎన్ రవి ని మేయరు ఆదేశించారు. ప్రజలకు అందించే మౌలిక సదుపాయాలలో భాగంగా వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని వీధి దీపాల నిర్వహణపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నందున వార్డు సచివాలయం పరిధిలోని సచివాలయ కార్యదర్శులు వీధి దీపాల నిర్వహణను నిత్యం గమనించి సకాలంలో మరమ్మతులు చేపట్టి ప్రజల నుండి ఫిర్యాదులు లేకుండా వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో వీధి దీపాల నిర్వహణ చేపట్టిన బ్రిడ్జ్ అండ్ రూఫ్ సంస్థ వీధి దీపాల నిర్వహణ సరిగా నిర్వహించనందున సంజాయిషీ కోరుతూ వారి ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి వీధి దీపాలలో లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వహక ఇంజనీరు సంపత్ కుమార్ ను మేయరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ తాగునీటి విభాగం మరియు ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు .

## ఆశా వర్కర్లకు కనీస వేతనాలివ్వాలి



**లక్కవరపుకోట, మే 6, మేజర్ న్యూస్ :** గ్రామాలలలో అయా మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల పరిధిలో పని చేస్తున్న ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎల్ కోట పీ ఎచ్ సి డాక్టర్ అనిల్ కుమార్ కి సి ఐ టి యూ నాయకుల గాడి అప్పారావు తర్ణి వెంకటరమణల ఆధ్వర్యములో ఆశా వర్కర్లు ఎల్ కోట పీ ఎచ్ సి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు లేబర్ కోడ్ లు రద్దు చేసి పర్మినెంట్ చేయాలనీ కమ్యూనిక్ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా పరిగణించాలని ఇంతవరకు చేసుకున్న అప్పన్న జి ఓ లను అమలు చేసి చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలి అని తదితర డిమాండ్లతో మే 20 న జరిగే ఒక్క రోజూ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని తమ మద్దతు తెలుపుతున్నట్లు వినతి పత్రం లో పేర్కొన్నారు.

## శివుని అవశేషాలను పరిశీలించిన పురావస్తు శాఖ



**పూసపాటిరేగ, మే 6, మేజర్ న్యూస్:** 13వ శతాబ్దం కాలం నాటివని విగ్రహాల ఆనవాళ్లు బట్టి చెప్పారు. స్థానిక సర్పంచ్ కోట్ల రఘు శివలింగంతో పాటు నందీశ్వరుడు బ్రహ్మ విష్ణు మహేశ్వరుల శిల్పాలను వాటి ఔనత్యం గురించి పురావస్తు శాఖ అధికారి వారికి వివరించారు. అప్పట్లోనే గంగ చోళులు పరిపాలించే కాలంలో పురాతన శివలింగాన్ని ఏర్పాటు చేసి ఈదురుగా నందీశ్వరుడు తో పాటు బ్రహ్మ విష్ణు మహేశ్వర తో పాటు మహావిష్ణువుని శిల్పాలు ఏర్పాటు చేయడమే కాకుండా రెండున్నర అడుగుల్లో శివలింగాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించేలా ఆనవాళ్లు స్పష్టమవుతున్నాయన్నారు. శివలింగం తోపాటు శివలింగానికి ప్రత్యేక గుడి గోపురాన్ని కూడా నిర్మించడంతో ఆ గోపురం యొక్క నీడ అర కిలోమీటర్ దూరంలో ఉన్న అంజమ్మ తల్లి గుడిపై ఉదయం సూర్యోదయం నుంచి సుమారు ఐదు గంటల వ్యవధి వరకు పడిలేదని శాసనాలు చెబుతున్నాయన్నారు. అంజమ్మ తల్లి గుడి నిర్మాణం మాత్రం గంగ చోళులకు ముందే 1000వ శతాబ్దం కాలం నాటిది అయి ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. శివుని విగ్రహాలు నందీశ్వరుడు తో పాటు మిగిలిన విగ్రహాలను తురుష్కులు ధ్వంసం చేసే ప్రయత్నం చేసి ఉండవచ్చునని, అయినప్పటికీ శివుని విగ్రహం విగ్రహం లాగే ఉండడం అద్భుతమని ఈ విగ్రహం అడుగు భాగంలో ఇంకా ఏమైనా ఉండవచ్చునని భావిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అవశేషాలను పురావస్తు శాఖ రాష్ట్ర కమిషనర్ కు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆర్పీ రావు పేర్కొన్నారు. ఇంత అద్భుతమైన మహోన్నతమైన శివుని గుడి ప్రకారాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తుల మనోభావాలను కాపాడేందుకు మరిన్ని చర్యలు తీసుకోనున్నట్లు సర్పంచ్ కోట్ల రఘు వివరించారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు అందజేత



**పార్వతీపురం, మే 6, మేజర్ న్యూస్ :** మే 20 దేశవ్యాప్త కార్మిక, కర్షక సమ్మె నేపథ్యంలో పార్వతీపురం పారిశుధ్య రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ రామారావు సమ్మె నోటీసు అందజేశారు .. ఈ సందర్భంగా జరిగిన సభలో లిసిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడుతూగత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసేందుకు రాష్ట్రంలోనే ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమని విమర్శించారు. మరల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల నియామకాల్లో రాజకీయ నాయకుల ఆధీనంలోని ప్రైవేట్ ఏజెన్సీల ప్రభావం పెరుగుతుందని ఇది ఒక రకంగా అర్హత కలిగిన వారికి ఉద్యోగాలు పొందే అవకాశం కోల్పోయేలా చేస్తుందని, ప్రతి నెల జీతాలు సకాలంలో పొందే అవకాశం పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రస్తుతం అమలు అవుతున్న ఆప్కాస్ విధానాన్ని కొనసాగించాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పి ఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉద్యోగులకు నష్టం చేసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలు అదుపు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలనే డిమాండ్స్ తో మే 20న దేశ వ్యాప్త కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఆ సమ్మెను జయప్రదం చేసేందుకు అన్ని రంగాల కార్మికులు ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకురు సూరిబాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు సింహాచలం, శంకరరావు, రవి, గంగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ వాహనాలపై
# మేయర్ ఆరా



**విశాఖపట్నం, మే 6 (మేజర్ న్యూస్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ మెకానికల్ విభాగంపై మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మట్లాడుతూ జీవీఎంసీలో గల ఎలక్ట్రికల్ వాహనాల తోపాటు జీవీఎంసీ సొంత వాహనాలు, అద్దె వాహనాలు ఎన్ని ఉన్నాయని వాటిని ఏఏ అధికారులకు కేటాయించారని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. నగరంలోని 8 జోన్లలో వ్యర్థాలు తరలించే వాహనాలు ఎన్ని ఉన్నాయని, వాటి నిర్వహణ, ఎన్ని ట్రిప్పులు వ్యర్థాలను తరలిస్తున్నాయి అలాగే జెసిబిలు, లోడర్లు , బాబ్కట్లు, క్లాప్ వాహనాలు, బీచ్ క్లీనింగ్ యంత్రాలు, తదితర వాహనాలు ఎన్ని ఉన్నాయని అవి నిర్వహించే పనితీరు పై జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు (మెకానికల్) గోవిందరావు ను అడిగి తెలుసుకున్నారు. బీచ్ ను శుభ్రం చేసేందుకు బీచ్ క్లీనింగ్ యంత్రాలు ఎన్ని పనిచేస్తున్నాయని, వాటి పనితీరును స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. జీవీఎంసీ వాహనాలకు సంబంధించి అనవసరపు ఖర్చులు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అలాగే డీజిల్, పెట్రోలు ఖర్చులు నియంత్రణకు వాహనాలకు జిపిఎస్ సిస్టంతో పాటు డ్రైవర్ల లాగు బుక్కులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,జీవీఎంసీలో నిరుపయోగంగా ఉన్న వినియోగం లేని వాహనాలను వేలం వేసేందుకు ప్రణాళికాయుతమైన చర్యలు తీసుకోవాలని ప్రధాన ఇంజనీర్ పి శివప్రసాద్ రాజు ను మేయర్ ఆదేశించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా నగరంలో ప్రధాన గెడ్డలు,కాలువలలో లోని వ్యర్థాల పూడికల తొలగింపునకు వాటి స్థితిగతులపై ఇప్పటి నుండే చర్యలు తీసుకోవాలని, గెడ్డలను స్వయంగా పరిశీలిస్తానని మేయర్ తెలిపారు. గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద భద్రతా చర్యల దృష్ట్యా సమర్థవంతమైన కాపలాదారులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పరిసర ప్రాంతాలలో నిత్యం పరిశుభ్రంగా ఉండేటట్లు పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ . ఎన్.వి.నరేష్ కుమార్ ను మేయర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జీవీఎంసీ ప్రధానం ఇంజనీరు కె శివప్రసాద్ రాజు అదనప కమిషనర్లు డివి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, కార్యనిర్వహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు



**రామభద్రపురం, మే 6 (మేజర్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొబెషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.చిన్నంనాయడు హెచ్చరించారు. మండల పరిధిలోని గొల్లలపేట పంచాయతీ జోగిందొరవలస గ్రామంలో నవోదయం- 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో ఈ గ్రామాన్ని నాటుసారా తయారు చేసే కేటగిరి-బి గ్రామంగా గుర్తించామని, ఆ తరువాత 3 నెలల నుంచి ఈ గ్రామంలో విస్తృతంగా అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేశామని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న పాత సారా ముద్దాయిలను బైండోవర్ చేయడం, విరివిగా దాడులు నిర్వహించి తనిఖీలు చేయడంతో ఈ సారా తయారీ నిలిచిపోయిందని తెలిపారు. అయితే గ్రామం నుంచి ఒక్క ఫిర్యాదు కూడా నమోదుకాకపోవడంతో ఈ జోగిందొరవలస గ్రామాన్ని నాటుసారా లేని గ్రామంగా ప్రకటించామని, అలాగే గ్రీన్ విలేజ్ పరిగణించామన్నారు. ఈ గ్రామం వలే అన్ని గ్రామాల్లో కూడా ఎక్సైజ్ శాఖాధికారులు దాడులు నిర్వహించి సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లలపేట సర్పంచ్ కడుపుకూటి రమ్యా, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.రాముడు, గొల్లలపేట పంచాయతీ సెక్రటరీ పువ్వల పార్థసారధి, ఫారెస్టు బీట్ ఆఫీసర్ స్వప్నా, విఆర్వో ఆనందరావు, స్వయం సహాయక గ్రూపులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# శిక్షణ కరువైయింది.. ఉపాధి దూరమైంది...



**శిక్షణలు లేక నాలుగేళ్లుగా వెలవెల బోతున్న వైటిసి**

**నిరుపయోగంగా దర్శనమిస్తున్న యూత్ ట్రైనింగ్ సెంటర్**

**గుమ్మలక్ష్మీపురం, మే 6, మేజర్ న్యూస్:** ఉన్న ఊరిలో ఉద్యోగం, ఉపాధి లేక గత్యంతరం లేని పరిస్థితిలో బ్రతుకు తెరువు కోసం దూరప్రాంతాల వలసలకు వెళ్తున్న గిరిజన యువత ఏదో ఒక కారణం చేత మృత్యుఒడికి చేరుతున్నారు. తమ బిడ్డ కాయ కష్టం చేసి జీవితంలో స్థిరపడతాడని, కుటుంబానికి అండగా నిలుస్తాడని ఊహించిన తల్లిదండ్రుల ఆశలు తమ పిల్లల మరణ వార్తతో అడియాసలు గానే మిగులుతున్నాయి. ఇంటికి పెద్ద దిక్కుగా అందోచ్చిన కొడుకు అండగా ఉంటాడని అనుకుంటే.. నిండు నూరేళ్లు నిండకుండానే అకాల మరణం చెందడంతో కన్నవారి వేదన గుండెలు పగిలేలా ఆ ఇంట విషాదం వర్ణాతీతం.

**వలస బాట.. మృత్యువు వేట?**

పార్వతీపురం మన్యం జిల్లాలో ముఖ్యంగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం, సీతంపేట, కొమరాడ ఏజెన్సీ మండలాల్లో పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో గిరిజన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది ప్రజా ప్రతినిధులు , అధికారులు మారిన ఉపాధి కల్పన మార్గాలు మాత్రం చూపించలేదు. వైటిసి కేంద్రాల్లో ఉపాధి శిక్షణ ఇచ్చిన కొన్నాళ్లకే మూతపడింది. దీంతో గిరిజన యువత వలస బాట వైపు అడుగులు వేస్తోంది. గత కొన్నేళ్లుగా పై రెండు మండలాల్లో గిరిజన యువతి యువకులు ఉపాధి కోసం విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్తున్నారు. పనిచేస్తున్న చోట ఏదో ఒక కారణం చేత మృతి చెందుతున్నారు. నెల రోజుల వ్యవధిలో ఇద్దరు గిరిజన యువత మరణించడం అత్యంత బాధాకరం. ఇందులో భాగంగానే గుమ్మలక్ష్మీపురం మండలం, వనకాబడి పంచాయతీ, వండిడి గ్రామానికి చెందిన మండంగి కిరణ్, కురుపాం మండలం, దంగులగూడ గిరిజన గ్రామానికి చెందిన బిడ్డిక ప్రశాంత్ లు ఇటీవల ఉపాధి కోసం వెళ్లి అకాల మరణం చెందారు.

**పెరుగుతున్న వలసలు!**

మన్యం జిల్లాలో ప్రతి ఏటా వలసలు వెళ్తున్న వారి సంఖ్య పెరుగుతుంది. రోజు రోజుకు నిరుద్యోగ సమస్య పెరగడంతో స్థానికంగా ఏ పనులు లేకపోవడంతో యువత దూర ప్రాంతాలకు వెళ్లి వివిధ కంపెనీల్లో చేరుతున్నారు. 15 మండలాల్లో వందలాదిమంది యువతీ యువకులు జీవనోపాధి కై వలస బాట తప్పడం లేదు. మన్యం జిల్లాలో చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులు ఉన్న ఆ దిశగా చర్యలు కాన రావడం లేదు.

**ఉపాధి దూరమైంది**

గత నాలుగేళ్లు గా యూత్ ట్రైనింగ్ కేంద్రాలు (వైటిసి) మూత పడడంతో నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ కరువైంది.. తద్వారా ఉపాధి కల్పన దూరమైంది.కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన వైటిసి కేంద్రాలు ఉపాధి శిక్షణ లేక వెలవెలబోతున్నాయి. నిరుద్యోగ యువతకు వివిధ విభాగాల్లో ఉపాధి శిక్షణ అందించేందుకు టిడిపి హయాంలో మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం, సీతంపేట, సాలూరు, పార్వతీపురం లో వైటిసి లను ఏర్పాటు చేశారు. వైటిసిల నిర్వహణ, అందులో పని చేస్తున్న ఉద్యోగుల జీతాల కోసం ట్రైకర్ నిధులను వినియోగించేవారు. 2017 నుంచి 2019 వరకు ఎంతోమంది నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు కంప్యూటర్, టైలరింగ్, డ్రెస్ మేకింగ్, డ్రైవింగ్ తదితర విభాగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేవారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు రోజుకు రూ.160 చొప్పున సమకూర్చేవారు. రెండు నెలల కాలం శిక్షణ ఉండేది. శిక్షణ నిర్వాహాలకు రూ. 10000 చొప్పున చెల్లించేవారు. శిక్షణ కోసం కంప్యూటర్లు, కుట్టు మిషన్లు సమకూర్చారు. ఇక్కడ శిక్షణ పొందిన పలువురు యువత హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం వంటి దూర ప్రాంతాల్లో ఉపాధి కోసం వెళ్లి స్థిరపడ్డారు.

**నాలుగేళ్లుగా మూతపడ్డ వైటిసి**

గత ప్రభుత్వం హయాంలో ఏడాది పాటు వైటిసి ల నిర్వహణ సక్రమంగా సాగింది. అయితే కరోనా మహమ్మారి రావడంతో శిక్షణ నిలిపివేశారు.కోవిడ్ తగ్గుముఖం పట్టిన శిక్షణ తిరిగి ప్రారంభించలేదు. నాలుగేళ్లుగా ఉపాధి శిక్షణ లేక నిరుద్యోగ గిరిజన యువత నిరాశలో ఉన్నారు. పార్వతీపురం వైటిసిలో ఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేశారు. గుమ్మలక్ష్మీపురం వైటిసిలో గిరిజన గర్భిణీల వసతి గృహాన్ని ఏర్పాటుచేసి సేవలందిస్తున్నారు. అలాగే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం కూడా ఇందులోనే నిర్వహిస్తున్నారు. అయితే గిరిజన యువతకు ఉపాధి శిక్షణ లేకపోవడంతో వలసలు వెళ్ళిపోతున్న పరిస్థితి. ఇందులో పనిచేస్తున్న సిబ్బందికి నెలలు తరబడి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన వైటీసీ కేంద్రాలు ఉపాధి శిక్షణ లేక వెలవెలబోతున్నాయి.

**ఉపాధి శిక్షణ ఇవ్వాలి**



కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల బాధలను గుర్తించి వైటిసి లను తిరిగి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వందలాదిమంది గిరిజన యువతి యువకులకు శిక్షణ ఇచ్చి స్థానికంగా ఉపాధి కల్పించాలి. వలసల నివారణ అరికట్టాలి.

**మండంగి రమణ,** ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కోశాధికారి.

**వైటీసీల నిర్వహణకు నిధులు కేటాయించాలి**



వైటిసిల నిర్వహణకు నిధులు కేటాయించి పూర్వ వైభవం తీసుకురావాలి. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుకున్న వందలాదిమంది గిరిజన నిరుద్యోగులకు వివిధ విభాగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గాలు చూపించాలి.

**కోలక అవినాష్,** ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

## అరుదైన నరాల వ్యాధికి

## 'కేర్'లో అద్భుత చికిత్స




**ఆరిలోవ, మే 6, మేజర్ న్యూస్:** నరాలకు సంబంధిత అరుదైన వ్యాధి తో తీవ్ర అనారోగ్యానికి గురైన 35 ఏళ్ళ మహిళకు ఆరిలోవ కేర్ హాస్పిటల్స్ వైద్యులు జరిపిన ఇమ్యూనోథెరపీ చికిత్స విజయవంతమై రోగిని కాపాడారు. ఈ సందర్భంగా కేర్ సీనియర్ న్యూరాలజిస్ట్ ఎమ్.జి.వి. ఆదిత్య మంగళవారం విలేకరుల సమావేశం లో వివరాలువెల్లడించారు.నగరానికి చెందిన ఉపాధ్యాయిని రాధా రాణి అనే మహిళ ' న్యూరోమైలిటిస్ ఆప్టికా స్పెక్ట్రం డిసార్డర్ ' అనే వ్యాధికి గురై ఆమె వెన్నులో తీవ్రమైన వాపు ఏర్పడి, కాళ్లలో చలనం స్పర్శ పూర్తిగా కోల్పోయిందన్నారు.ఈ వ్యాధి ప్రతి లక్ష మంది లో ఒకరికి వస్తుందనారు.అతి క్లిష్టతరమైన ఇమ్యూనోథెరపీ ప్లాస్మా మార్పిడి చికిత్స 14రోజులు ఏడు దఫాలు జరపడం వల్ల రోగి ని సాధారణ స్థితికి తేడానికి వీలుపడిందన్నారు.సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఎ.వి.వేణుగోపాల్,డాక్టర్ శ్రీనివాస్ కూడిన క్రిటికల్ కేర్ బృందం సమన్వయం గా చికిత్స అందించి రోగి సాధారణ స్థితికి తేగలిగామని కేర్ సిఒ ఒ మయూఖ్ చౌదరి తెలిపారు.

## 50 శాతం రాయితీపై సమీకృత దాణా పంపిణీ



**గరుగుబిల్లి, మే 6, మేజర్ న్యూస్:** ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు 50 శాతం రాయితీపై సమీకృత దాణా పంపిణీ చేయడం జరుగుతుందని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో స్థానిక విలేకరు లతో మాట్లాడారు.తెలుపు రేషన్ కార్డు ఉన్న పాడి రైతులకు 50% రాయితీపై సమీకృత దాణాను అంద జేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా భారత్ పశు ధన్ యాప్ లో రైతులకు సంబంధించిన పేర్లు నమో దు అయి ఉండాలని పేర్కొన్నారు. సమీకృత దాణా కావలసిన పాడి రైతులు రైతు సేవా కేంద్రంలో లేదా పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు.50 కిలోల సమీకృత దాణా బస్తా ధర పద కొండు వందల పది రూపాయలు కాగా ప్రభుత్వ సబ్సిడీ పోను అయిదు వందల యాభై అయిదు రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక రైతుకు ఒక బస్తాను మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు.

## ఎంఆర్‌సి కార్యాలయానికి చేరుకున్న పాఠ్య పుస్తకాలు



**గరుగుబిల్లి, మే 6, మేజర్ న్యూస్:** రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసేందుకు మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనంకు మంగళవారం పాఠ్య పుస్తకాలు చేరుకున్నాయి.ఈమేరకు ప్రస్తుతం వచ్చిన పాఠ్యపుస్తకాలు ఎం ఆర్ సి భవనంలో ఉంచడం జరిగిం దని మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండల రావులు తెలిపారు.పాఠశాలలు ప్రారంభమైన అనంతరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠ శాలలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయనున్నామని తెలిపారు. సి ఆర్ పి లు బోను రామకృష్ణ, రేగిడి రాంబాబు, యడ్ల యశోద, ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది వాకాడ శారద, బంకురు రమణమ్మ, తది తరులు ఉన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ లో వెంటనే బదిలీలు చేపట్టాలి



**పార్వతీపురం, మే 06, మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ లో వెంటనే బదిలీలు చేపట్టాలని ఏ పి ఏ జి ఓ నాయకులు గంట కిషోర్ కోరారు.ఏ పి యన్ జి ఓ హెూమ్ లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యం యల్ హెచ్ పి /సి హెచ్ ఓ లు గత వారం రోజులు గా హక్కుల కోసం చేస్తున్న నిరసనలో భాగంగా ఏ యన్ యం లను, హెల్త్ సూపెర్వైజర్స్ పై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి, వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ యాక్షన్ కమిటీ, పార్వతీపురం మన్యం శాఖ అభిప్రాయ పడిందన్నారు. స్థానిక ఏ పి యన్ జి ఓ హెూమ్ లో మెడికల్ %డ% హెల్త్ జేఏసీ, మన్యం డిస్ట్రిక్ట్. అత్యవసర సమావేశం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసారు.ముఖ్య అతిధి గా ఏ పియన్ జి ఓ నాయకులు జి. వి. ఆర్. ఎస్ . కిషోర్,హాజరయ్యారు. ఈ ఈ సమావేశం లో ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. యం యల్ హెచ్ పి /సి హెచ్ ఓ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,వెంటనే క్షమాపణలు చెప్పాలని, జి ఓ నెంబర్ 143 ని రద్దు చేయాలని,వెంటనే బదిలీలు చేపట్టాలని, పెండింగ్ ప్రొమోషన్స్ ఇవ్వాలని,యాప్ లు తగ్గించాలని,ఫీల్డ్ స్టాఫ్ కి యఫ్ ఆర్ ఎస్ మినహాయింపు ఇవ్వాలని,ఈ కార్యక్రమం నందు, బి . చిన్నమ్మి, బి . పుష్ప, యన్ . లలిత కుమారి, జయ లక్ష్మి, భవాని, కె .రాణి, జ్యోతి లక్ష్మి, దుర్గా ప్రసాద్, జయ గౌడ్, పార్వతి, రవణమ్మ జిల్లా వ్యాప్తంగా మెడికల్ %డ% హెల్త్ ఉద్యోగులు 350 పాల్గున్నారు.

## కోన పోలమ్మను దర్శించుకున్న మంత్రి సంధ్యారాణి



**మక్కువ, మే 6, మేజర్ న్యూస్ :** మక్కువ మండలం గోపాలపురం గ్రామంలో వేంచేసి ఉన్న కోన పోలమ్మ అమ్మవారిని రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి దర్శించుకున్నారు. కోన పంచాయితీ పరిధిలో గల గోపాలపురం గ్రామంలో కోన పోలమ్మ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ ప్రతినిధి బొత్స కన్నం నాయుడు ఆహ్వానం మేరకు మంగళవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడుతో సహా మంత్రివర్యులు గ్రామానికి విచ్చేసి శ్రీ కోనపోలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ ప్రతినిధి బొత్స కన్నంనాయుడు గృహం నందు తేనేటి విందు ఆరగించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మంత్రివర్యులకు గ్రామ సర్పంచ్ ప్రతినిధితో పాటు గ్రామ యువత , మహిళలు మంత్రివర్యులకు స్వాగతం పలికారు.

## బాలికల రుతుక్రమ పరిశుభ్రత, లైంగిక విద్యపై శిక్షణ



**పార్వతీపురం, మే 6, మేజర్ న్యూస్ :** బాలికల రుతుక్రమ పరిశుభ్రత, లైంగిక విద్య పై బాలికల కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్ పి. బంగారమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని బొడ్డవలస గ్రామం లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ 14-18 సంవత్సరావు కిశరిబాలికలు అందరికి కూడా రుతు క్రమ పరిశుభ్ర ఆ మరియు లైంగిక విద్య అనే అంశాలపై బొడ్డవలస మంలో పిల్లలందరికి అవగాహన కల్పించటం జరిగిందన్నారు.రుతుక్రమ సమయంలో పరిశుభ్రం మరిచి రక్త స్రవం గురించి వివరించడం జరిగిందన్నారు.రుతు క్రమం లో వారి యొక్క శరీర అవయవాలు ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.రుతు శ్రావం జరిగేటప్పుడు అవయవాలు ను సున్నితంగా సబ్బు తో గాని డెటాల్ లిక్విడ్ తో గాని సుబ్రపరచుకోవాలి.ఆ సమయంలో బలమైన ఆహారాన్ని తీసుకోవాలి.రుతునాఈ జంగిట పృుడు వార్లో శరీరంను పోయ థాలను మరియలు వాళ్ల పరిసరాలు ఏవిధంగా శుభ్రపరచింకావాలో చెప్పటంజరిగింది.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు లు, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల యువతీ యువకులకు సదవకాశం

**గుమ్మలక్ష్మీపురం, మే 6 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నీలమ్మ తల్లి పండుగ మహోత్సవాల్లో భాగంగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలం లో (కళాకారులు) సంస్కృతిక కార్యక్రమాల్లో (డ్యాన్స్ , భరత నాట్యం, మేజిక్ షో ,) ప్రతిభగల యువత కి సదవకాశం కల్పిస్తున్నట్లు ఎల్విన్ పేట సర్పంచ్ చైతన్య ప్రవంతి తెలిపారు.ఈనెల 6,7,8,9 తేదీలలో మాత్రమే ప్రదర్శనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ మేరకు ఆసక్తి కల యువతి యువకులు మీ ప్రదర్శనను ఉచితంగా మేము ఏర్పాటు చేసిన స్టేజ్ మీద ప్రదర్శించి మీ ప్రతిభను చటుకోగలరన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించి మా శ్రీశ్రీశ్రీ నీలమ్మ తల్లి నూకలమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నామన్నారు.

## నాయీ బ్రాహ్మణుల రక్షణకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి




**పార్వతీపురం, మే 6, మేజర్ న్యూస్ :** నాయీ బ్రాహ్మణులకు కుల వివక్ష లేకుండా సామాజిక రక్షణ చట్టం పటిష్టంగా ఏర్పాటు చెయ్యాలని ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు, ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. వి. దుర్గారావు మాట్లాడుతూ గ్రామా లలో నాయీ బ్రాహ్మణులపై కుల వివక్షత ఎక్కువగా ఉందని, మ మ్మల్ని కులం పేరుతొ పిలవడం, సామెతల పేరుఅవమానించడం, దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, రాజకీయనాయకులతో పాటు,,టివి కార్యక్రమాలలోకూడా మమ్మల్ని అవమానిస్తున్నారని, గత ప్రభుత్వం మాకు రక్షణగా జివో నెంబర్ 50 ని విడుదల చేసిందని, కానీ మాకు న్యాయం జరగడం లేదన్నారు, జీవో నంబర్ 50 ని పటిష్టం గా అమలయ్యే విధంగా చట్టం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్సులు చీపురుపల్లి గౌరీశ్వం రావు, అలుగోలు సింహాచలం (సాయి)రాయగడ ఫకీర్,ఆర్. పోలీస్, మరదన ప్రసాద్, మరదన అనీల్, అలుగోజీ శ్రీరాములు పాల్గొన్నారు.




## టెన్త్ పరీక్షల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభ అభినందనీయం : జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, మే 6, మేజర్ న్యూస్:.** ఈ ఏడాది నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మన్య ప్రాంత గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కొనియాడారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన సత్కార కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉండడంతో పరీక్షల్లో మంచి ఫలితాల సాధనకు దోహదపడ్డాయని, రాష్ట్రస్థాయిలో గుమ్మలక్ష్మీపురం పేరు వినిపిస్తుందని అన్నారు. దీనిలో ఉపాధ్యాయుల కృషి కూడా ఎంతగానో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మంచి ఫలితాలు సాధించారంటే ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత, ప్రోత్సాహం, ఉపాధ్యాయుల ఉత్తమ బోధన, పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన కారణం అన్నారు. రాష్ట్రంలో మూడవసారి జిల్లాకు పేరు రావడం హ్యాట్రిక్ గా వర్ణించారు. భవిష్యత్తులో కూడా చదువు పట్ల ఆసక్తి కనబరిచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని సూచించారు. అత్యధిక మార్కులు సాధించిన 39 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించి సత్కరించారు. అనంతరం విశ్రాంత డిఈఒ డాక్టర్. ఎన్. తిరుపతి నాయుడు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదువుకోవాలనే సంకల్పం ఉన్ననాడే మంచి విద్యార్థులుగా సమాజంలో గుర్తింపు పొందగలరని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన మంచి మాటలను విని భవిష్యత్తులో ఉత్తములుగా తయారయ్యి సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలని కోరారు. మొబైల్ ఫోన్స్ దూరంగా ఉండే క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఒ జ్ఞాన ప్రకాష్, ఎంపిడిఒ సాల్మన్ రాజు, తాసిల్దార్ శేఖర్, ఎటి డబ్ల్యూఒ బి.సురేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి బి.చంద్రశేఖర్, ఎంఈఒ 2 బిడ్డిక బీముడు, విశ్రాంత ఉపాధ్యాయులు హరి ప్రసాద్, జగన్నాథ్ రథో, బేత కృష్ణమూర్తి నాయుడు, ప్రిన్సిపాల్ లు యుగంధర్, సురేష్,13 పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మక్కువ, మే 6, (మేజర్ న్యూస్):** బొబ్బిలిలో జగనన్న పండగకు కుటుంబ సభ్యులతో ద్విచక్ర వాహనంతో వెళుతూ.. ఎదురుగా వస్తున్న బైక్ ఢీ కొనడంతో పరలోకాలకు చేరిన వ్యక్తి ఉదంతమిది. మక్కువ ఎస్ఐ , ఎం వెంకటరమణ అందించిన వివరాలు ప్రకారం..సాలూరు మండలం , లక్ష్మీ పురం గ్రామానికి చెందిన కలిగి అప్పలనాయుడు మంగళవారం నాడు బొబ్బిలిలో జగనన్న గ్రామదేవత పండగకు తమ కుటుంబ సభ్యులతో కలిసి తమ ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఈ క్రమంలో మక్కువ మండలం చెముడు గ్రామంలో తమ సమీప బంధువైన పత్తిగుల్ల సరస్వతి తో పాటు ఆమె మనువడును ఎక్కించుకొని చెముడు నుండి మక్కువ మీదిగా బొబ్బిలి వెళ్లేందుకు తమ టీవీఎస్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నారు. ఇదే క్రమంలో మక్కువ నుండి చెముడు వైపు అతి వేగంగా , నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చి చెముడు గ్రామానికి సమీపంలో బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న కలిగి అప్పలనాయుడు తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే వాహనంపై వెనుక కూర్చున్న తమ బంధువు సరస్వతి , మరో చిన్నారి కి స్వల్ప గాయాలు తగిలాయని మక్కువ ఎస్ఐ ఎం వెంకటరమణ తెలిపారు. దీనిపై మృతి ని భార్య కలిగి తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నామన్నారు.



## వేసవి శిక్షణా శిబిరం సద్వినియోగం చేసుకోవాలి



**గరుగుబిల్లి, మే 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవా లని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధు సూదనరావు అన్నారు.మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యా ర్థులకు మంగళవారం క్రీడా పోటీలను నిర్వహించారు.అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణ మోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంథా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.

## జల్లార సందర్శించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**సీతంపేట మే 6 మేజర్ న్యూస్:** సీతంపేటమండలంజనసేన పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ మండంగి విశ్వనాథం ఆహ్వానం మేరకు సీతంపేట మండలం జల్లార గ్రామంలో జరిగిన విశ్వనాథం బావ కిల్లో కల్యాణ్ గారి కుమార్తెలు టీనా వైష్ణవి మరియు జాహ్నవిల రజస్వల వేడుకలో గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఐటీడిపి కోర్డినేటర్ హెచ్ పవన్, ఎం కుమార్మ,భూషణ్, కోటి, స్థానిక నాయుకులు పాల్గొన్నారు.

## కౌమార దశ బాల, బాలికలకు పౌష్టికాహారం అందించాలి

**సీతంపేట మే 6 మేజర్ న్యూస్:** కౌమార దశ బాలబాలికకు సరైన పౌస్తాకాహారం అందించాలని తద్వారా వారి ఎదుగు దలకు దోహద పడుతుందని శ్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్ జె డి )చిన్మయదేవి హితవు పలికారు. సోమవారం సోమగండిలో ఎర్రకువ్వారిగూడ, అక్కన్నగూడ గ్రామాలకు చెందిన కిషోర్ బాలికల వేసవి శిక్షణా తరగతులను ఆమె పరిసీలించారు. పౌష్టికాహారం తోపాటు వివిధ దశల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్త లు గూర్చి ఆర్ జె డి చిన్మయదేవి కిషోర బాలికలకు వివరించారు. మే 2నుండి జూన్ 10వరకూ వేసవి శిక్షణా తరగతులు జరుగు తాయని సీడిపి ఓ రంగలక్ష్మి వివరించారు ఈ కార్యక్రమం లో మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కనక దుర్గ, సోమగండి సూపర్ వైజర్ లావణ్య, అంగన్వాడీ పరిమళ,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కారాడ గ్రామ దేవత శ్రీ పైడితల్లమ్మ పండుగ
### హాజరైన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి,మే 06: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం లోని కారాడ గ్రామంలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు బొబ్బిలి మండలం, కారాడ గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సాయంత్రం అమ్మవారిని మరియు రథంమాను ను దర్శించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కుట్టు మిషన్ల వ్యవహారంలో
# కూటమి ప్రభుత్వ మాయాజాలం
### లబ్ధిదారుల ఎంపిక, శిక్షణ ఇవ్వకుండానే నిధులు మింగేసారని ఆరోపణ
### వైకాపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు జనార్ధన్‌రావు



**పూసపాటిరేగ, మే 6,మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతలకు ఉపాధి కల్పించాల్సిన కుట్టు మిషన్ లోనూ కోటమి ప్రభుత్వంలో భారీ అవినీతి జరిగిందని వైకాపా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మహంతి జనార్దన్ రావు ఆరోపించారు. మండల కేంద్రమైన పూసపాటిరేగ వైయస్సార్సీపి ప్రధాన కార్యాలయంలో సర్పంచులు శ్రీరాములు, సీతారాం,నాయకులు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, సత్తిబాబులతో కలిసి జిల్లా వైకాపా బీసీ సెల్ అధ్యక్షులు మహంతి జనార్దన్ రావు విలేకర్ల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన రావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాని, ఇతరత్రా ప్రభుత్వ కార్యక్రమాలు గాని పారదర్శకంగా ఉండేవని తెదేపా కూటమి ప్రభుత్వ హయాంలో అరకొరగా రావలసిన కుట్టు మిషన్ల వ్యవహారంలోనే భారీ స్కామ్ ను చేపట్టి నిధులు మింగేసే స్థితికి రావడం కూటమి ప్రభుత్వ అవినీతి పాలనకు నిదర్శనం అన్నారు. కేంద్ర సంస్థ అయిన దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్,ఏపీ పారిశ్రామిక సాంకేతిక కన్సల్టెన్సీ సంస్థ వీటన్నింటినీ పక్కనపెట్టి ఏపీ బీసీ సహకార ఆర్థిక సంస్థ ద్వారా కుట్టు మిషన్లు, ఉపాధి శిక్షణ కేంద్రాల పేరిట ఉపాధి పొందాల్సిన మహిళకు కాదని నిధులను మింగేయడం ఏదైతే కూటమి ప్రభుత్వ పాలన ఇందుకు అర్థం పడుతుందన్నారు. జిల్లాలో కూడా ఎక్కడా కుట్టు మిషన్లు గానీ, శిక్షణ కేంద్రాలు గాని లేకుండానే నిధులు భారీ స్కాం జరుగుతున్నట్లు తేటతెల్లం అవుతుందని, దీనిపై క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి బట్టబయలు చేస్తామన్నారు.

## మా భూములకు ఎప్పటికీ తోటపల్లి నీరిస్తారా?




**పాలకొండ, మే 6, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పాలకొండ ఆధ్వర్యంలో పాలకొండ దుర్గ గుడి సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ .ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు మాట్లాడుతూ పాలకొండ వీర ఘట్టం జిఎం వలస మండలాల్లో దాదాపు 33 గ్రామాలు పరిధిలో 8550 ఎకరాల తోటపల్లి ప్రాజెక్టు ఆయకట్టు భూమికి గత కొన్ని సంవత్సరాలుగా సాగునీరు అందడం లేదని ,అందువలన పంటలు పండక రైతులు నష్టపోతున్నారని, పెద్ద బుడ్డిడి వద్ద సైఫాన్ పాడై దశాబ్దాలు దాటింది. ఇంతవరకు దాని రిపేరు చేయడం లేదు. కాలువ లైనింగ్ మరమ్మతులు చేయకపోవడం వల్ల ఆ పేరు చెప్పి ఏళ్ల తరబడి సాగునీరు ఇవ్వకుండా రైతులను ప్రభుత్వం నష్టపరుస్తుందని ,ఇరిగేషన్ అధికారులు బడ్జెట్లో నిధులు కేటాయించమని అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఈ సంవత్సరం ఇంతవరకు కాలువలు పని ప్రారంభించనే లేదు. అనగా మా భూములకు ఈఏడాది కూడా నీరు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు .ఇది రైతుల్లో తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది .తోటపల్లి ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీరు అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతు ఉద్యమం ఐక్య పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సబ్ కలెక్టరు గారు కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు, యిద్దు బోయిన సింహాద్రి, గంగుల శ్రీనివాసు, బోనమంతుల సోమశేఖర్, కర్ణం రవి, దుప్పాడ గౌరీ నాయుడు, రౌతు స్వామి బాబు ,పడాల రామచంద్రరావు, వెన్నపు నారాయణరావు, కొండ్రు సింహాచలం ,ఎల్ సంగమనాయుడు, ఎల్ నారాయణరావు ,గుంటుపల్లి కృష్ణ ,మునునుకోటి అప్పన్న, మునుకోటి శంకర్రావు, ఎం సత్య రావు, సూర్యనారాయణ,నరసింహ పాణిగ్రహి తదితరులు రైతు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు ఇచ్చారు .ధర్నాకు మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, గిరిజన సంఘం నాయకులు ఎం తిరుపతిరావు, వ్యవసాయకరణ సంఘ నాయకులు దూసి దుర్గారావు మద్దతుగా పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితి సంబరాలకు దేవానంద్‌కు ఆహ్వానం



**గుమ్మలక్ష్మీపురం, మే 5, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఏలూరులో ఈ నెల 10,11 న అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యం లో సాహితీ పట్టాభిషేక మహోత్స వాలు జర గనున్నాయి. ఈ కార్యక్రమానికి మన్యం జిల్లా గుమ్మలక్ష్మీ పురంకు చెందిన రచయిత, ఉపాధ్యాయుడు పాలక దేవానంద్ ను శ్రీ శ్రీ కళా వేదిక సంస్థ అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ ఆహ్వానించారు. ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని దేవానంద్ తెలిపారు.

## కౌమార దశ బాల, బాలికలకు పౌష్టికాహారం అందించాలి

**సీతంపేట మే 6 మేజర్ న్యూస్:** కౌమార దశ బాలబాలికకు సరైన పౌస్తాకాహారం అందించాలని తద్వారా వారి ఎదుగు దలకు దోహద పడుతుందని శ్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్ జె డి )చిన్మయదేవి హితవు పలికారు. సోమవారం సోమగండిలో ఎర్రకువ్వారిగూడ, అక్కన్నగూడ గ్రామాలకు చెందిన కిషోర్ బాలికల వేసవి శిక్షణా తరగతులను ఆమె పరిసీలించారు. పౌష్టికాహారం తోపాటు వివిధ దశల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్త లు గూర్చి ఆర్ జె డి చిన్మయదేవి కిషోర బాలికలకు వివరించారు. మే 2నుండి జూన్ 10వరకూ వేసవి శిక్షణా తరగతులు జరుగు తాయని సీడిపి ఓ రంగలక్ష్మి వివరించారు ఈ కార్యక్రమం లో మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కనక దుర్గ, సోమగండి సూపర్ వైజర్ లావణ్య, అంగన్వాడీ పరిమళ,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## పూసపాటిరేగలో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు



**పూసపాటిరేగ, మే 6, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పూసపాటిరేగలో భక్తుల ఆరాధ్య దైవం అయిన అసిరి తల్లి అమ్మ వారికి జాతరోత్సవం సందర్భంగా భక్తులు ప్రత్యేక మొక్కులను తీర్చుకున్నారు. ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలి రావడంతో గుడి పరిసరాలు భక్తులతో కిటకిటలాడింది అమ్మ వారికి చీరలు, గాజు పసుపు కుంకుమలతో మొక్కులు తీర్చుకుంటూ శరణం శరణం అసిరితల్లమ్మ అంటూ భక్తులు శరణు ఘోషతో గుడి పరిసరాలు మార్మోగాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు అసిరి తల్లి గుడి పరిసర ప్రాంతాలను విద్యుత్కాంతులతో దగదగా మెరిసిపోతుండగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు.

## గొల్లపల్లి దాడి తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బేబినాయన







**బొబ్బిలి,మే 06, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం గొల్లపల్లి దాడి తల్లి అమ్మవారి ని మంగళవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ శాఖ పూజారులు ఎమ్మెల్యే బేబినాయన కు స్వాగతం పలికారు. అలాగే జిల్లావ పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర దాడి తల్లి అమ్మవారి ని దర్శించుకున్నారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు,బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు దంపతులు అమ్మవారి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల స్కీంలో అవకతవకలపై దర్యాప్తు చేపట్టండి



**పాచిపెంట, మే 6, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుట్టు మిషన్ల పంపిణీలో జరిగిన అవినీతిపై దర్యాప్తు చేపట్టాలని సాలూరు నియోజకవర్గ వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు సలాది అప్పలనాయుడు స్థానిక తాసిల్దార్, ఎంపీడీవోలకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్టి మిషన్ల పంపిణీకి సంబంధించి మొదటిగా 100 కోట్లతో ప్రతిపాదనలు చేయడం జరిగిందిని, అయితే అమాంతరంగా ఆ ప్రతిపాదనలను 257 కోట్లకు పెంచుతూ టెండర్ ను పెంచడం జరిగిందన్నారు. ఈ పథకంలో పూర్తిగా అవకతవకులు జరిగే అవకాశం ఉన్నదని కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయకుండా లబ్ధిదారులకు ఉపకరణాలు అందించకుండా అందించినట్లుగా ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. కావున పార్టీ ఆదేశాల మేరకు దీనిపై దర్యాప్తు చేయవలసిందిగా మండల అధికారులను ఆయన కోరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పార్టీ ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, బీసీ నాయకులు మజ్జి వెంకట్రావు, బూర వెంకన్న తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీల బలోపేతానికి చర్యలు: సుల్తాన్ బేగం



**రామభద్రపురం, మే 6 మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తాన్ బేగం తెలిపారు. మండల పరిధిలోని బూసాయవలస అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ బాలికలతో మాట్లాడారు. అనంతరం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో వచ్చే పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా కిశోర బాలికలకు ప్రతీ మంగళవారం, శుక్రవారం వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా శారీరక దృఢత్వం, పౌష్టికాహారం, వేధింపులపై సూచనలు, సలహాలు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు ఆహారం అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలో 12 అంగన్వాడీ టీచర్లు, 67 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జిల్లా 2వేల 499 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 293 మినీ అంగన్వాడీ కేంద్రాలని తెలిపారు. వీటన్నింటికి పక్కా భవనాలు కల్పించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. బేటీ పడావా, బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా జీవో నెంబరు 39 ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసు న్నామని, సర్పంచ్ చైర్పర్సన్గా 11 మంది సభ్యులను నియమించి ఒకటి, మూడవ శుక్రవారాల్లో గ్రామాల వారీగా మహిళా పోలీసుల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని తెలి పారు. జిల్లాలో 2024-25 సంవత్సరంలో 25 మంది చిన్న పిల్లలకు బాల్య వివాహాలు నిరోధించామని, వీరిలో కొంత మంది పై కేసులు కూడా నమోదు చేశామని తెలిపారు. ముఖ్యంగా కిశోర బాలికలు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని తెలిపారు.

కిశోర వికాశం-2పై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అంగన్వాడీ సిబ్బంది సమయపాలన పాటించి కేంద్రాలను సక్రమంగా నిర్వహించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటె క్షన్ ఆఫీసర్ బి.లక్ష్మీ, బాడంగి సిడిపివో రాజ్యలక్ష్మీ, సూపర్వైజర్లు కృష్ణకుమారి, సూర్యకుమారి అంగన్వాడీ టీచర్ మంగమ్మ హెల్పేరు రామలక్ష్మి గర్భిణీ లు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు





**చీపురుపల్లి మే 6 మేజర్ న్యూస్:** రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి సర్కార్ కి ఉందని విజయనగరం జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలం పీ కే పాలవలస పంచాయతీ పరిధిలోని కలిశెట్టిబడి గ్రామ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నేలకొరిగిన అరటి, బొప్పాయి పంటలను ఆయన మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైసీపీ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులకు పరామర్శించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా రైతులు పంటలను నష్టపోయి ఇబ్బంది పడుతున్నా కనీసం సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుల కష్టాలను పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. జిల్లాలో ఇటీవల పలుచోట్ల అరటి, బొప్పాయి, అపరాల పంటలు నష్టపోయిన రైతులు తమ కష్టాలను చెప్పుకోలేక పోతున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ కనీసం ఏ ఒక్క రైతు కష్టాన్ని కూడా ఓదార్చుడానికి క్షేత్రస్థాయి పర్యటన కూడా కనీసం జరపడం లేదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో వూక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన కూటమి పాలకులు రైతులు కష్టాల పైన కనీసం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. రైతుల పక్షాన వైసీపీ ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు న్యాయం జరిగేలా పోరాటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల నష్టాలను తెలుసుకోవడానికి జిల్లాలో పర్యటన జరపాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో కూడా రైతుల నుండి కనీసం ధాన్యం కొనుగోలు చేయలేదని విమర్శించారు. అపరాల కొరకు జిల్లాలో ఐదుచోట్ల కేంద్రాలను ఏర్పాటు చేశామని ప్రకటనలు చేస్తున్నారు తప్ప వాస్తవానికి ఏ ఒక్క సెంటర్ కూడా ప్రారంభం కాలేదని, అధికారికంగా ఆదేశాలు రాలేదని దీని కారణంగా రైతులు అపరాల పంటలను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు వెన్నుముకగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వుండేదని, రైతులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉండేదని ప్రస్తుతం ఆ పరిస్థితి రాష్ట్రంలో లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఉచిత విద్యుత్తును ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక్క రైతుకైన ఉచిత కనెక్షన్ ఇచ్చారాని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా విజిలెన్స్ ద్వారా దాడులు జరిపి రైతులకు అపరాధ రుసుములు విధిస్తూ రైతులను నష్టాలు ఊబిలోకి నేడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, విత్తనాల కొనుగోలు కొరకు ప్రస్తుతం రైతులు ప్రైవేట్ మార్కెట్ ని ఆశ్రయించి వేలాది రూపాయల దోపిడీకి గురవుతున్నారన్నారు. రైతులను ఎన్నో విధాలుగా తమ ప్రభుత్వం ఆదుకుందని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలనను ఆయన గుర్తు చేశారు. మొక్కజొన్న రైతులను సైతం జిల్లా వారీగా దళారులు దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల దృష్టి సారించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల తరపున వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు, పతివాడ రాజారావు, గవిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశలకు కనీస వేతనం అమలు చేయాలి



**సీతానగరం మే 6 మేజర్ న్యూస్:** ఆశలను కార్మికులకు గుర్తించి కనీస వేతనం అమలు చెయ్యాలి వంటి పలు సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త తలపెట్టిన సమ్మెను శ్రామికులంతా కలిసి విజయవంతం చేయాలి అని సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ కోరారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కార్మికులను యజమానులుకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ఆశలను కార్మికులకు గుర్తించి కనీస వేతనం 26,000 చెల్లించాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని,చట్టబద్ధమైన సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతున్నాం, గత 20 సంవత్సరాలుగా పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు,ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని,ఇతర సౌకర్యాలను కల్పించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, విధి నిర్వహణలో ప్రమాద వసాత్తు మరియు అనారోగ్యంతో ఆశా వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారని, ప్రభుత్వము ఆశ వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొనాలని యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది రాష్ట్రంలో ఉన్న ఆశా వర్కర్ల అందరూ మే 20వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొంటారని తెలియ జేస్తున్నాం. అనంతరం సీతానగరం పిహెచ్సి వైద్యాధికారిణి ఉషారానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి లక్ష్మి, టి.పార్వతి, పి. మంగమ్మ, సిహెచ్.శ్రావణి, గౌరమ్మ తదితర ఆశాలు పాల్గొన్నారు.

## బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి



**గుమ్మలక్ష్మీపురం, మే 6, మేజర్ న్యూస్:** జియమ్మవలస మండలం,వనిజ గ్రామానికి చెందిన నిమ్మక విజయానంద్ బైక్ పై వెళ్తూ ఇటిక, తురక నాయుడు వలస ప్రధాన రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ప్రమాదానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. విజయానంద్ స్వగ్రామం వనిజ. వనజ గ్రామం నుంచి పార్వతిపురం వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు సోదరుడు విజయానంద్. వీరఘట్టం మండలం కత్తులు కవిటి విఆర్ఓగా పనిచేస్తున్నారు. మృతునికి ఇద్దరు భార్యలు, నలుగురు పిల్లలు ఉన్నారు.

## కోన పోలమ్మ తల్లిని దర్శించుకున్న రాజన్నదొర



**మక్కువ , మే 6, మేజర్ న్యూస్ :** మండలంలో కోన గ్రామ పంచాయతీ పరిధిలో గల గోపాలపురం కోన పోలమ్మ తల్లిని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర దర్శించు కున్నారు. గ్రామదేవత పండుగను పురస్కరించుకొని మంగళవారం నాడు మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు, మావుడి శ్రీనువాసరావు తదితరులతో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మక్కువ మండలం వైసీపీ నాయకులతో పాటు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**గరుగుబిల్లి, మే 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరం మధ్యలో పదవతరగతి చదువుకున్న "పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక" కార్య క్రమంను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పాఠశాలలో చదువు కున్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక నిర్వహించిన సందర్భంగా చదువుకున్న రోజులలో తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఒకరి నొకరు కలుసుకుని వారి వారి కుటుంబ పరిస్థితులు మరియు , యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో విద్య నభ్య సించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈసంద ర్భంగా చదువు చెప్పిన గురువులు ఎం వి రఘునాథశర్మ,మద్రాపు అప్పలస్వామి ,మద్రాపు శశిధర్ కుమార్ లను ఘనంగా సన్మానించా రు. అదే విధంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక సందర్భముగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థు లందరము ఒకే చోట కలవడం తమకెంతో ఆనందంగా ఉందని పట్నాన వసంతకుమార్, తటికాల నరేష్, గొట్ట తవిటినాయుడు, అయిక అప్పన్న, జనార్ధన, మద్రాపు స్వాతి, పద్మ, కొత్తకోట శారద ,మరిపి వేణుగోపాలనాయుడు,పెంట శంకర్, కందుల కృష్ణ, మల్లేష్ , బొత్స రమేష్ , సతీష్, అలజంగి శంకర్ , కలిశెట్టి సుజాత, ఉమ, గంగులు, గణపతి, చంద్రమోహన్, తదితరులు పేర్కొన్నారు.

## వైభవంగా పట్టాలమ్మకి కుంకుమ పూజలు



**లక్కవరపుకోట, మే 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని సంగం వీధిలో గల గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మా అమ్మవారి ఆలయం లో మంగళవారం వేద పండితులు శ్రీ అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో కాత్యాయనీ వ్రతము అలాగే సమూహిక కుంకుమ పూజలు మహిళలు నిర్వహించారు ఈ సందర్బంగా కాత్యాయనీ అమ్మవారిని పూజిస్తే కుజదోష నివారణ తొలగ కుటంబం లో సుఖ సంతోషాలు విలసిల్లు తాయని శ్రీహరి శర్మ తెలిపారు పట్టాలమ్మ అమ్మవారికి కుంకుమ పూజ చేస్తే కలిగే శుభ ఫలితాలను భక్తులకు వివరించారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కాంతపొలమ్మ పండుగ



**సీతానగరం మే 7 మేజర్ న్యూస్:** మండలం, బగ్గందోరవలస గ్రామంలో 11 ఏళ్ల తరువాత ఘనంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ కాంతపొలమ్మ అమ్మవారి గ్రామ దేవత పండుగ మహోత్సవం. మూడు రోజుల పండుగలో భాగంగా మంగళవారం నాడు గ్రామ పురవీధుల్లో సిరిమానోత్సవం ఊరేగింపు ఘనంగా నిర్వహించి భక్తులకు అమ్మ వారి దివ్యాసీస్సులు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ ఉత్సవ కమిటీ, జిల్లా పోలీస్ యంత్రాంగం దగ్గర ఉండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలక తావులేకుండా కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా ముగించడం జరిగినది.

## ఏజెన్సీలో పర్యటించిన సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి



**గుమ్మలక్ష్మీపురం, మే 6 మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు ఏ స్టేజిలో ఉన్నాయి, వినియోగిస్తున్నది లేనిది వంటి అంశాలను పరిశీలించేందుకు వచ్చినట్లు పార్వతిపురం ఐటిడిఎ ఇన్చార్జి పిఒ, పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట సచివాలయ భవనాలను పరిశీలించారు. సచివాలయం భవన నిర్మాణం పూర్తయిన నేటికీ కాంట్రాక్టర్ సిమెంట్ బిల్లులు అందలేదని సర్పంచ్ గౌరీ శంకర్రావు సబ్ కలెక్టర్ కు విన్నవించారు. అలాగే గొరడ గ్రామంలో జరుగుతున్న భూ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి సర్వే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్. శేఖరం, గుమ్మ లక్ష్మీపురం సర్పంచి బి.గౌరీ శంకర్రావు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## కౌమార దశ బాల, బాలికలకు పౌష్టికాహారం అందించాలి

**సీతంపేట మే 6 మేజర్ న్యూస్:** కౌమార దశ బాలబాలికకు సరైన పౌస్తాకాహారం అందించాలని తద్వారా వారి ఎదుగు దలకు దోహద పడుతుందని శ్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్ జె డి)చిన్మయదేవి హితవు పలికారు. సోమవారం సోమగండిలో ఎర్రకువ్వారిగూడ, అక్కన్నగూడ గ్రామాలకు చెందిన కిషోర్ బాలికల వేసవి శిక్షణా తరగతులను ఆమె పరిసీలించారు. పౌష్టికాహారం తోపాటు వివిధ దశల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్త లు గూర్చి ఆర్ జె డి చిన్మయదేవి కిషోర బాలికలకు వివరించారు. మే 2నుండి జూన్ 10వరకూ వేసవి శిక్షణా తరగతులు జరుగు తాయని సీడిపి ఓ రంగలక్ష్మి వివరించారు ఈ కార్యక్రమం లో మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కనక దుర్గ, సోమగండి సూపర్ వైజర్ లావణ్య, అంగన్వాడీ పరిమళ,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## మే 20న పారిశుధ్య కార్మికుల సమ్మె



**లక్కవరపుకోట, మే 7 మేజర్ న్యూస్:** మే నెల 20 వ తేదీ న పారిశు ధ్య కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రము లోని పారిశుధ్య కార్మికులు ఒక్క రోజు కార్మికులు సమ్మెకు వెళుతున్నట్లు సి ఐ టి యూ నాయకులు తెలిపారు .మంగళ వారము న లక్కవరపు కోట మండలం ఎంపీడీవో కి సి ఐ టి యూ యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు మే 20 వ తేదీన ఎవరిమీ విధులకు హాజరు కాబోమని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది సమ్మె యొక్క ఉద్దేశాన్ని గూర్చి సి ఐ టి యు జిల్లా కార్యదర్శి మద్దిల.రమణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత కోసం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలుఆరోగ్యరక్షణకోసంపారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నటువంటి కార్మికులకు జీవో నెంబర్ 142 132 680ప్రకారంవేతనాలుఇతరసౌకర్యాలుకల్పించాలనికనీసవేతనాలు 26,000 ఇవ్వాలని టెండర్ విధానం రద్దుచేయాలని సమానపనికిసమాన వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రతకల్పించాలని అక్రమతొలగింపుల ఆపాలనిమృతిచెందిన కార్మికులకు దహన పరచులు 15000 ఇవ్వాలని మృతుని కుటుంబంలో ఒకరికి ఒకరికిఆఉద్యోగంఇవ్వాలని విధినిర్వహణలోచనిపోయినట్లయితే ప్రమాదబీమా20లక్షలఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ అమలుచేయాలని భద్రతా పరికరాలు ఇవ్వాలని పైతెలిపిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో పారిశుధ్య సంఘంమండలప్రెసిడెంట్. సిహెచ్ అప్పారావు వైస్ ప్రెసిడెంట్ గొల్ల కామేష్ గొల్ల అర్జున కె రాము కె నాగరాజు కె ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు అక్కిరెడ్డిపాలెం బాక్సింగ్ టీమ్ ఎంపిక



అనకాపల్లి, మే 6, మేజర్ న్యూస్: రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అనకాపల్లి జిల్లాలోని అక్కిరెడ్డిపాలెం ఫిట్నెస్ %ంధ% బాక్సింగ్ క్లబ్ కు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారని క్లబ్ ప్రెసిడెంట్ గొర్లి సూరిబాబు, సెక్రటరీ నారపిన్ని ప్రసాద్ తెలిపారు. విశాఖపట్నంలోని గాజువాకలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ కేటగిరిలోఎన్. వార్షిక్ (32కేజి), ఆర్. గోవర్ధన్ (45కేజి), బి. దుర్గాప్రసాద్ (60కేజి) అలాగే జూనియర్ కేటగిరిలో ఈ. లక్షిత్ (45కేజి), ఎన్. తులసిరామ్ (48కేజి),పి.శశి (52 కేజి), వై. వినయ్(56కేజి), ఏ.%జ%వరప్రసాద్ (60కేజి)లు ప్రథమ స్థానం సాధించి ఈ నెల 12 నుండి 15 వరకు కర్నూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా కోచ్ హరీష్ దువ్వాడ, ఎన్ ఐ ఎస్ కోచ్ డీ అరుణ, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేసి రాష్ట్ర స్థాయి పోటీలలో గెలిచి కప్పు తీసుకొని రావాలని తద్వారా మన బాక్సింగ్ క్లబ్ కి, మన గ్రామానికి రాష్ట్ర స్థాయి లో మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

## అచ్చుతాపురం జంక్షన్ లో బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్




అచ్చుతాపురం మే 6 మేజర్ న్యూస్.. మండలంలో అచ్చుతాపురం జంక్షన్లో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని ఫ్లైవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఆ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. వీరు మాట్లాడుతూ పిల్లర్స్లు ఎట్టి పరిస్థితిలోనూ క్వాలిటీ తగ్గకుంటా చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పైడితల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు



మునగపాక మే 7 మేజర్ న్యూస్ మండలంలో ఒంపోలు గ్రామంలో శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా మంగళవారం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఎమ్మెల్యే సుందర పు విజయకుమార్ ని ఆలయ కమిటీ ప్రతినిధులు సాదరంగా ఆహ్వానించి చిరు సత్కారం నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో అమ్మవారు పండుగలు సాంప్రదాయాలకు అనుకూలంగా , ఆధ్యాత్మిక దైవ సంతనతో నిర్వహించుకోవాలని, పార్టీలకు, కులాలకు మతాలకు, అతీతంగా అమ్మవారి పండగ నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్ సూరిబాబు, మాజీ ఎంపీటీసీ ఉల్లింగల గోవిందా, మండల జనసేన నాయకుడు ఉల్లింగుల వరసత్య, ఉలింగల సంతోష్, గంగిరెడ్డి కుమార్, తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీలో అదనపు గదులు నిర్మాణానికి శంకుస్థాపన

దేవరాపల్లి, మే 6, ( మేజర్ న్యూస్ ) : మండలంలోని రైవాడ పంచాయతి పరిధిలో బేతపూడి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో రూ. 1 కోటి 64 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కాలేజీ తరగతి గదుల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, చరకాన సూర్యనారాయణ, టిడిపి నాయకులు



చల్లా నానాజీ, చల్లా తాతీయ్యలు, కొమర బాబురావు, కర్రీ నాయుడు, రెడ్డి బలరాం, సోమిరెడ్డి గోవింద, కడిమి నాగేశ్వరరావు, పూడి సత్యారావు, కాటిపాము సామల నాయుడు, కిల్లి గోవింద, అల్లు బద్దం, కొల్లి ఈశ్వరరావు, బంధం అప్పలరాజు, దీవి శంకర్, కేజీబీవీ ప్రత్యేక అధికారి సిహెచ్ భువన మాధురి తదితరులు పాల్గొన్నారు .

## జాతీయస్థాయి క్రీడల్లో సత్తా చాటిన తేజస్విని



దేవరాపల్లి, మే 6, ( మేజర్ న్యూస్ ) : మండల కేంద్రం దేవరాపల్లికి చెందిన టిడిపి క్లస్టర్ ఇన్చార్జి గుల్లిపల్లి అర్జునరావు కుమార్తె తేజస్విని జాతీస్థాయి టేబుల్ టెన్నిస్ లో సత్తా చాటింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తేజస్విని ఇంటికి వెళ్లి మంగళవారం సత్కరించారు. మార్చి నెలలో గుజరాత్ లో జరిగిన జాతీయస్థాయి పారా టేబుల్ టెన్నిస్ పోటీల్లో కాంస్య పతకం సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఎమ్మెల్యే బండారు ఆకాంక్షించారు. ఆయన వెంట రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, చరకాన సూర్యనారాయణ, టిడిపి నాయకులు చల్లా నానాజీ, చల్లా తాతీయ్యలు, కొమర బాబురావు, పెద్దాడ వెంకటరమణ, కర్రీ నాయుడు, రెడ్డి బలరాం, సోమిరెడ్డి గోవింద, కడిమి నాగేశ్వరరావు, పూడి సత్యారావు, కాటిపాము సామల నాయుడు, కిల్లి గోవింద, అల్లు బద్దం, కొల్లి ఈశ్వరరావు, బంధం అప్పలరాజు, దీవి శంకర్, మాజీ ఎంపీటీసీ అల్లు శ్రావణి తదితరులు పాల్గొన్నారు .

## అటవీ భూములు సాగు చేస్తున్న గిరిజనులకు 90 శాతం రాయితీపై విత్తనాలు



రావికమతం మే 6 మేజర్ న్యూస్ : అటవీ భూములు పట్టాలు పొంది సాగు చేస్తున్న గిరిజనులకు 90 శాతం రాయితీపై విత్తనాలు పనిముట్లు పరికరాలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.రూప తెలిపారు మండలంలో చీమలపాడు, కుంజుర్తి, కొట్నాబిల్లి గ్రామాలలో ఆమె మంగళవారం సమావేశంలో నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ధర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలో చీమలపాడు పంచాయతీ లో 297 మంది గిరిజనులు కొట్నాపల్లి గ్రామంలో 159 మంది గిరిజనులు ఈ పథకానికి అర్హులన్నారు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. అటవీ భూములు పట్టాలు పొందిన గిరిజనులు కు అవసరమైన విత్తనాలు, పనిముట్లు, తదితర వ్యవసాయ పరికరాలు వివరాలు తమకు నేరుగా లిఖితపూర్వకంగా, మౌఖికంగా తెలియజేయాలని కోరారు. వివరాలు ప్రభుత్వానికి పంపుతామన్నారు.

## ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని " తెలుగు జాతి ఆత్మగౌరవం దినోత్సవం" దినముగా నిర్వహించాలి



నర్సీపట్నం మే 6 మేజర్ న్యూస్ :, బడుగు బలహీన వర్గాల ప్రజలు సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసి, స్వచ్ఛమైన, సమర్థవంతమైన పాలనతో తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డా .నందమూరి తారక రామారావు జన్మదినం రోజున ఆత్మగౌరవం దినోత్సవం గా జరపాలని కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అయ్యన్న గృహం వద్ద కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం దినోత్సవం పై చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ను ఈ సందర్భంగా రామ్ కోరారు. ఇప్పటికే గిడుగు వెంకట రామమూర్తి, పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, గౌతు లచ్చన్న తదితరులు కు ప్రభుత్వ కార్యక్రమంగా చేస్తున్నారని బి.వి.రామ్ తెలిపారు.శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పందిస్తూ తప్పకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎం.ఎస్.నాయుడు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి, వి.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



కే కోటపాడు, మే, 6 (మేజర్ న్యూస్)

తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక 50 పడకల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ శ్రీలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రం ఇచ్చిన కనీస పనికి కనీస వేతనం అమలు చేయాలని కోరుతున్న పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు రాష్ట్ర చైర్మన్ ఏవి నాగేశ్వరరావు పిలుపుమేరకు మే 20న రాష్ట్రమంతా తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆదారి నర్సింగరావు, ఎల్లపు ప్రసాదు, సింగంపల్లి దేముడుబాబు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత, పాలకొండరాయుడు మృతి పట్ల స్పీకర్ అయ్యన్నతీవ్ర దిగ్భ్రాంతి



నర్సీపట్నం , మే 6, మేజర్ న్యూస్ : టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపీ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిగా పేరుగాంచిన సుగవాసి పాలకొండరాయుడు మృతి పట్ల ఏపీ శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాటా డుతూ, పాలకొండ రాయుడు కడప జిల్లా రాయచోటి నియోజకవర్గం నుండి నాలుగు పర్యాయాలు శాసనసభ్యుడిగా, అలాగే ఒకసారి రాజంపేట నుంచి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారని గుర్తు చేసుకున్నారు. ప్రజల సమస్యల పట్ల చొరవతో స్పందించే నేతగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన సంతాప సందే శంలో పాలకొండరాయుడి మృతి ఆయన కుటుంబ సభ్యులకు, రాయచోటి ప్రజలకు, టీడీపీ కార్యకర్తలకు ఇది తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధం



మెలియాపుట్టి. మే 6. మేజర్ న్యూస్....భూసారం పెంచేందుకు దోహదపడే పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం రాయితీపై విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని మెలియాపుట్టి ఏఓ ఎస్ . దాన కర్ణుడు మంగళవారం తెలిపారు. జీలుగు విత్తనా లకు 50 శాతం రాయతీ పోను కిలో విత్తనాలు రూ. 61.50, కట్టిజనుము కిలో రూ. 54.50, పిల్లి పెసర రూ. 90లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు .ఎకరానికి సుమారుగా 30 కిలోల విత్తనాలు అవసరం ఉంటాయన్నారు. పది కిలోల ప్యాకేజీల్లో విత్తనాలు లభిస్తున్నాయన్నారు. విత్త నాలు కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.

## ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్**



శ్రీకాకుళం,మే06, మేజర్ న్యూస్: జిల్లాలో ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ మంగళవారం తెలిపారు. ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై ఆయన కలెక్టర్ కార్యాలయంలో (6వ తేదీన) విచారణ చేసి రూ. 1,20,000/-లు జరిమానా విధించినట్లు వివరించారు. ఆహార పదార్థాల తయారీ, అమ్మకాలు చేసే వారు అక్రమాలకు పాల్పడిన వారిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం-2006లోని నియమ, నిబంధనల ప్రకారం చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు : ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం , మే 06, మేజర్ న్యూస్:



జిల్లాలో గల ఐసిడిఎస్ కేంద్రంలో ఐసిడిఎస్ పిఓ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది ఈ రివ్యూ మీటింగ్ లో శ్రీకాకుళం కేంద్రంలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఖాళీలు ఎక్కడ ఉన్నాయి అసలు సిబ్బంది కొరత లేకుండా తీరుస్తానని తెలియజేశారు. అదేవిధంగా అండర్ కెనెక్షన్ లో 12 భవనాలు గార పరిధిలో57 భవనాలు అర్బన్ లో 176 భవనాలు గాను ప్రణాళిక వేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిడిపిఓ మరియు సూపర్వైజర్లు ఐసిడిఎస్ పిఓ హాజరయ్యారు

## శాస్త్రోక్తంగా నిర్వహించిన శ్రీ అయ్యప్పస్వామి విగ్రహ యంత్ర పునః ప్రతిష్ట



నర్సీపట్నం , మే 6, మేజర్ న్యూస్ : నర్సీపట్నంలోని ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహయంత్ర పునఃప్రతిష్ట మహోత్సవ యాగం శాస్త్రోక్తగా మంగళవారం ఎన్టీఆర్ మినీ స్టేడి యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో విఘ్నేశ్వర పూజ, పుణ్యవచనం, మండప ఆరాధన తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పూర్ణకుంభంతో స్పీకర్ దంపతులకు స్వాగతం పలికారు. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ఆధ్వర్యంలో మంగళవారం నుండి గురువారం వరకు పునఃప్రతిష్ట కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం శైవ ఆగమ సంప్రదాయ ప్రకారం తూర్పు గోదావరి జిల్లా పెదపర్తికి చెందిన యలమంచు కృష్ణమూర్తి శివాచార్యుల నేతృత్వంలో మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట, కలశారాధన, మూల మంత్ర హోమాలు, ధ్వజారోహణం వంటి పూజా కార్యక్రమాలు ఆచార సంప్రదాయాలతో నిర్వహించారు.

## విద్యార్థులకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేర్పాలి




రావికమతం మే 6 మేజర్ న్యూస్ : విద్యార్థులకు భారతీయ సంస్కృతి,,సంప్రదాయాలు, దేవాలయాల విశిష్టత పై అవగాహన కల్పించాలని కన్యాకుమారికి సక్యం సంస్థకు చెందిన ప్రతినిధి విశ్వనాథం, తెలంగాణ ఏపీ రాష్ట్రాల వివేకానంద బోధనల కేంద్ర పి ఆర్ ఓ సదాశివ లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం భారతి బాల వికాస కేంద్రం నిర్వహించిన అభ్యాసకుల శిక్షణ కేంద్రంలో వీరు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం విదేశీ పోకడలకు బానిసై భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు మరిచి దారి తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వారికి భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని భారతి బాలవికాస కేంద్ర అధ్యాపకులు నేర్పాలని కోరారు. దీనికి సంబంధించిన సిలబస్ ను తాము పంపేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కేంద్రాల నిర్వాహకుడు చుక్కా ఫణి మాట్లాడుతూ రావికమతం బుచ్చయ్యపేట మండలాల్లో ఆరు భారతీ బాల వికాస కేంద్రాల ద్వారా ఐదు నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు ఆయా గ్రామాలలో ఆలయాల్లో సాయంత్రం సమయంలో గత ఏడాదిగా తమ సంస్థకు చెందిన అభ్యాసకులు భారతీయ సంస్కృతి పై శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయాల్లో నిత్య ధూప దీపారాధన, నిర్వహించడం, పెద్దలను గౌరవించడం, స్వతంత్ర సమరయోధులు, పురాణ పురుషులు, చరిత్రలపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నామని వివరించారు.

## నేటి నుంచి విజయ భవాని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



ఆమదాలవలస, మే 6, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణం ప్రశాంతినగర్ లో శ్రీ విజయ భవాని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం నుంచి 9 వ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. మే 7వ తేదీ బుధవారం విగ్రహ ఊరేగింపులు, అఖండ దీపా స్థాపన, మండపారాధన పూజలు ఉంటాయన్నారు. గురువారం మహాలింగార్చన, చండీ హోమం, ధాన్యాధివాసం నిర్వహిస్తామన్నారు. శుక్రవారం శ్రీ విజయ భవాని సాహిత శంకర, అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య, సరస్వతి, హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట పూజలు నిర్వహిస్తామన్నారు. ఆలయ ప్రాంగణంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ ప్రతిష్ట మహోత్సవాల్లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణము పెద్ద ఎత్తున నిర్మించుటకు చర్యలు



శ్రీకాకుళం టౌన్, మే 06, మేజర్ న్యూస్:

గ్రామీణ ప్రాంతాల్లో గోశాలలు మరియు పశువుల నీటి తొట్టెలు నిర్మాణానికి మెరుగుపరిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. కలెక్టరేట్ లో ఎమ్మెల్యే శంకర్ డ్వామా అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు తీసుకోమని కోరడమైనది వర్షపు నీటిని సేకరించి నిల్వ చేయడం, మట్టిని కాపాడటం, భూగర్భ జలాలను పునరుద్ధరించాలని చెప్పారు. నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం, నీటి దుర్వినియోగాన్ని తగ్గించడం, నీటి నిర్వహణను పర్యవేక్షించడం, నదుల నీటి ప్రవాహాన్ని నియంత్రించడం, కాలుష్యం నివారణ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పిడి డ్వామా మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



శ్రీకాకుళం, మే 6, మేజర్ న్యూస్:మెడికవర్ హాస్పిటల్ శ్రీకాకుళం వారిచే క్రిష్టప్పపేట గ్రామంలో జెడ్పి హైస్కూల్లో ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలోని ఉచిత వైద్య శిబిరం నిర్వహిం ఓచరు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు పేషెంట్లు పరీక్షించి వారి యొక్క సమస్యలు తెలుసుకొని బిపి, షుగరు, టెస్టులు చేశారు. 40 సంవత్సరాలు దాటిన వారికి ఈసీజీ టెస్టు కూడా చేయించారు. ఈ వైద్య శిబిరంలో గొండు శంకర్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ శ్రీకాకుళం ప్రజలకు అందుబాటులో ఉంది కాబట్టి హాస్పిటల్ వెళ్ళి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ని సంప్రదించవచ్చని చెప్పారు. ఉంది కాబట్టి మీకు ఎటువంటి సర్జరీ ఆపరేషన్లు చేయించుకోవచ్చు అని అన్నారు . ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు 150 పేషెంట్లు వచ్చి డాక్టర్ని సంప్రదించి వారికి తగిన మందులు కూడా ఇచ్చారు. మెడికవర్ హాస్పిటల్ శ్రీకాకుళం యాజమాన్యం.డాక్టర్ భార్గవ్ , %ం% దా.చైతన్య హాస్పిటల్ స్టాఫ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి ఎస్ ఎన్ మూర్తి మరియు హాస్పిటల్ స్టాఫ్ నీలవేణి పావని హైమావతి పాల్గొన్నారు

# ఉచిత కుట్టు మిషన్ల పేరుతో దోపిడి

### -అర్హులకు పెన్షన్లు మంజూరు లేవు
### -విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు

ఆమదాలవలస, మే 6, మేజర్ న్యూస్

మహిళలకు అందజేసే ఉచిత కుట్టు మిషన్ల పేరుతో టిడిపి భారీ దోపిడీకి పాల్పడిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు విమర్శించారు. ఆమదాలవలస పట్టణంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీలో రూ.235 కోట్ల గోల్ మాల్ చేశారన్నారు. ఉచిత ముసుగులో దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ అమలు చేస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన తర్వాత పథకాలను పక్కన పెట్టి బీసీల పేరుతో కుట్టు మిషన్ ల కుంభకోణానికి తెరలేపారని విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు రాజకీయ అనుభవం ఇటువంటి అవినీతి చేసేందుకు పనికొస్తుందని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన మహిళలకు భర్త చనిపోతే వెంటనే పెన్షన్ మంజూరు చేస్తున్నారని, 50 సంవత్సరాల లోపు మహిళల భర్తలు చనిపోతే పెన్షన్ మంజూరు చేయడం లేదని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. పింఛన్లకు అర్హత ఉన్న లబ్ధిదారులకు మొండి చేయి చెబుతున్నారని అన్నారు. గత వైకాపా పాలనలో గడప వద్దకే పింఛన్



అందించే వారిని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించామని తెలిపారు. ప్రస్తుత కూటమి పాలనలో ఉపాధి హామీ కాంపౌండ్ నిధులు దుర్వినియోగం చేసి పంచాయితీ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి ఖజానా చూస్తే భయమేస్తుందని అంటున్నారని, సీనియర్ మంత్రి కూడా అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ఖజానా గురించి తెలియదా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ సేవలను అందజేశామన్నారు. నేటి కూటమి పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కోట వెంకట రామారావు, కోట జస్వంత్, మొండేటి కూర్మారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు పి.విజయలక్ష్మి



భీమునిపట్నం, మే 06, మేజర్ న్యూస్ : స్థానిక భీమునిపట్నం ప్రకృతి పాఠశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర లో భాగంగా నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు స్టాక్ పాయింట్ గా ఏర్పాటు చేయడంతో వీటిని పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలకరాలు పి.విజయలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి పాఠశాలలో ఏర్పాటుచేసిన పాఠ్యపుస్తకాలు , నోటు పుస్తకాలను స్టాక్ రిజిస్టర్ ఆధారంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. పాఠశాలలు తెరిచేలోపు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్టును అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మక భావించి మండలాలు వారిగా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ దేముడు బాబు, మండల విద్యాశాఖ అధికారిణి1 ఎం.శివరాణి , మండల విద్యాశాఖ అధికారిణి2 ఏ.జయప్రద సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను నిలదీసి పార్టీ తరుపున ప్రజలకు అండగా ఉండండి - కె కె రాజు



అక్కయ్యపాలెం మే 6 మేజర్ న్యూస్

వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త మరియు జిల్లా అధ్యక్షులు కె కె రాజు మంగళవారం సీతమ్మధారలో గల క్యాంపు కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం పరిధిలోగల వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, మరియు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీసి పార్టీ తరుపున ప్రజలకు అండగా ఉండాలని, అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు అల్లు శంకరరావు,సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి,పామోటి బాబ్జి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,పీలా వెంకట లక్ష్మీ,పి.సునీత,నీలి రవి,దుప్పలపూడి శ్రీనివాస రావు,మాజీ డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు..

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కొత్తూరు మే 06(మేజర్ న్యూస్ ) మహిళల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు.బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు ఇ డబ్ల్యూ యస్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని మంగళ వారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఇది వారికి సువర్ణావకాశమని, మూడు నెలలు ఈ కేంద్రం లో శిక్షణ పొందిన తర్వాత వారికి ఇరవై నాలుగు వేల రూపాయలు విలువ గల కుట్టు మిషన్లు అందజెస్తారని ఆయన అన్నారు.శిక్షణ పొందిన మహిళలు టీం గా ఏర్పడి వ్యాపారం అభివృద్ధి చేస్తే మహిళా పారిశ్రామిక వేత్తలు గా ఎదగ వచ్చునని అన్నారు. కార్యక్రమం లో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికార్లు, యంపిడిఓ నీరజ, కార్యాలయం సూపరేండెంట్ బసవ రాం ప్రసాదరావు(రాంబాబు) గెడ్డవలస కమలాకరరావు మాతల గాంధీ, ఆగతముడి అరుణ్ కుమార్, ఎ మాధవరావు,కుంచాల నూకరాజు, దశరద రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవం గా సింగమాంబ పండుగ మహోత్సవం



అక్కయ్యపాలెం మే 6 మేజర్ న్యూస్... విశాఖ ఉత్తర నియోజకవర్గం 45 వ వార్డులో సింగలమ్మపురం లో వెంచేసి ఉన్న శ్రీ సింగమాంబ అమ్మ వారి పండుగ మహోత్సవం మంగళవారం వైభవం గా జరిగింది. ఈ మేరకు వేకువ జామున నుంచి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.ఈ పండుగ మహోత్సవం లో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నేషనల్ పోర్ట్ ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గొర్లె చందు అతిథిగా విచ్చేసి అమ్మ వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం పెద్ద ఎత్తున పరస మహోత్సవం, వివిధ సాంస్కృతిక కార్యక్రమలు జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు ఎస్ అమ్మోరు, లక్షమణ రావు, సి హెచ్ పైడి రాజు, కే సురేష్, ఆనంద్, ఎ రాజు,తదితరులు ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## గంటాను సత్కరించిన విల్లూరి చక్రవర్తి



విశాఖపట్నం మేజర్ న్యూస్:భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావునువిశాఖ టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు విల్లూరి చక్రవర్తి,జీవీఎంసీ 33 వ వార్డ్ క్లస్టర్ ఇన్చార్జ్ తిరుమల దేవి చక్రవర్తి, సదాశివరావు లేఔట్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం సత్కరించారు. సదాశివరావు లే అవుట్ కు విఎంఆర్ డిఏ , ఎల్ పి నెంబర్ ఇచ్చినందుకుగాను గంటకు ఈ సందర్భంగా వారంతా కృతజ్ఞతలు తెలిపారు. తమ లేఔట్ లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు గంటాను అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గంటా శ్రీనివాసరావు లేఔట్ లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలనిసంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సదాశివరావు లేఔట్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రభాకర్ శర్మ ,పీవీఎస్ఎన్ గుప్త , పిసీ హెచ్ పి గుప్తా , రవి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సన్ స్కూల్లో ఉచితమేగా కంటి వైద్య శిబిరం

భీమునిపట్నం, మే 06, మేజర్ న్యూస్ : భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సన్ స్కూల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే స్థానిక సన్ స్కూల్ లో మంగళవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 188 మంది కంటి పరీక్షలు చేయించుకొనగా, వీరిలో 45 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగినది. అదేవిధంగా కళ్ళజోడు అవసరం అయిన 44 మంది పేద వృద్ధులకు త్వరలో ఉచితంగా కళ్ళజోడు ఇవ్వడం జరుగుతుందని భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్



అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బందితో పాటు డాక్టర్ ఆర్.కృష్ణ వేణి, డాక్టర్ బి.వివేక్ వర్మ, బి ఎన్ డబ్ల్యూ సభ్యులు డాక్టర్ ఎన్. ఎల్. రావు, ముసునూరి సూర్య శ్రీనివాస్, వెంపాడ శ్రీనివాసరెడ్డి, ఎస్. రమణ ప్రసాద్, అడిదం కిషోర్ పాల్గొన్నారు. బ్లిస్ క్యాటరింగ్ మరియు సన్ స్కూల్ ఉపాధ్యాయులు తమ పూర్తి సహాయ సహకారములు అందించారు.

# నిర్వాసితుల పోరాట వ్యక్తుల పై పెట్టిన కేసులు కొట్టివేత.



కొత్తూరు మే 06(మేజర్ న్యూస్ ) వంశధార నిర్వాసితుల హక్కుల కోసం పోరాడిన సిపియం జిల్లా, రాష్ట్ర నాయకులపై హిరమండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్టిన కేసును జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొట్టివేసింది. నిర్వాసితుల హక్కుల కోసం పోరాడిన సంఘటన లో ప్రభుత్వం ఆస్తులు ధ్వంశం,ప్రభుత్వ కార్యక్రమాలు అడ్డుకొన్నారని అప్పట్లో ఐదుగురు పై హిరమండలం పోలీసులు కేసునమోదు చేశారు. వీరిలో జావాపు రాజకుమార్ ప్రమాదంలో మృతి చెందారు. మిగిలిన నలుగురు పై కేసు కోర్టు కొట్టివేసింది.

# నాలుగు ఇళ్ళల్లో చోరీ

**6 తులాల బంగారం,10 తులాల వెండి అపహరణ.**



పలాస,మే 06మేజర్ న్యూస్.

పలాస మండలం వీరభద్రాపురం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున నాలుగు ఇళ్లలో ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడి 6 తులాల బంగారం,10 తులాల వెండి అపహరించారు.బాధితులు కథనం ప్రకారం వీరభద్రాపురం గ్రామంలో తలగాపు మల్లేసు, కాయల డిల్లీరావు, పైల కేశవరావు,తలగాపు రామారావు ఇళ్లలో ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడ్డారు.ముందుగా పైల కేశవరావు, తలగాపు మల్లేసు ఇళ్ళలో దొంగలు చోరీకి యత్నించగా ఏమి దొరకకపోవడంతో అదే సమయంలో కాయల డిల్లీశ్వరరావు ఇంటిలో పది తులాల వెండి ఆభరణలు, మెబైల్ ఫోన్ చోరీ చేశారు.అనంతరం తలగాపు రామారావు భార్య ఇంటిలో నిద్రిస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడుతో పాటు,బంగారపు చైనును దొంగలించి పరారీ అవుతున్న సమయంలో ఆమెకు మెలకువ వచ్చి కేకలు వేయగా ఆమె కుమారుడు జోగారావు దొంగలను వెంబడించినప్పటికీ చేతికి చిక్కలేదు.ఇరువురు దొంగలు రెండు వైపుల పరుగులు తీయడంతో ఏమి చేయలేక వెనుతిరిగారు.దీనిపై కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేయగా,శ్రీకాకుళం నుంచి క్లూస్ టీం,స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి,దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



కోటబొమ్మాళి, మే 6, మేజర్ న్యూస్: మండలం ఎత్తురాళ్ళపాడు గ్రామంలో ఈ ఖరీఫ్‌కు సంబంధించి రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి. తిరుమలరావు, మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ భూసారం పెంచుకొనుటకు, కలుపు నివారణకు వేసవిలో తొలకరి జల్లులకు పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకోవాలని అన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని 50శాతం రాయితీపై 10 కేజీల జిలుగ బస్తా రూ. 615లకు, కట్టె జనుము 10 కెజీల బస్తా రూ. 545, జిలుగ 4కేజీలు, కట్టెజనుము 4 కేజీలు, పిల్లి పెసర రెండు కేజీలు కలిపి 10 కేజీల బస్తా రూ. 648కి అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ జి.గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ నాటికి కాలువలు అన్ని సిద్ధం కావాలి

**నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శంకర్**



శ్రీకాకుళం, మే 06, మేజర్ న్యూస్:

రానున్న ఖరీఫ్ నాటికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా సాగునీటి కాలువలను సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఎమ్మెల్యే శంకర్ సూచించారు. నగరంలోని ఎన్ ఈ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేజర్ మైనర్ ఇరిగేషన్ పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు. రెగ్యులర్, ఆర్ఎంసి బైరిదేశి గెడ్డకు సంబంధించిన పనులను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి ఏ మేరకు జరుగుతున్నాయో తెలుసుకున్నారు. ఖరీఫ్ కు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి చిన్న కాలువలను ఎం జి ఆర్ ఎం ఎస్ నిధులతో కాలువల్లో పనులు చేపట్టాలని చెప్పారు. చెక్ డ్యాములను, ఇతర నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులు కూడా ఎం జి ఎన్ ఇఆర్ఎస్ నిధులతో చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నుంచి మెయింటెనెన్స్ నిధులు మంజూరైన వెంటనే మెయిన్ కెనాల్ పనులను కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సాగునీటి సంఘం చైర్మన్లు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులను చేపట్టాలని రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని ఎం ఎల్ ఏ చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అరవల రవీంద్ర, ఇతర సాగునీటి సంఘాల చైర్మన్లు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



పలాస,మే06,మేజర్ న్యూస్.

అర్బన్ హౌసింగ్ లో గల పెండింగ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు సిబ్బందిని సూచించారు.జిల్లా కలెక్టర్ మంగళవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ ఆదేశాల ప్రకారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో గల రామకృష్ణాపురం లేఔట్ లో పెండింగ్ లో గల ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం కమిషనర్ రామారావు పురపాలక సంఘ కార్యాలయంలో అందరు ఎమినిటీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ పురపాలక సంఘం రామకృష్ణాపురం లేఔట్ నకు సంబంధించి 1963 ఇండ్లకు గాను 1407 ఇల్లు పూర్తికాబడినవి అని,ఇక మిగిలి ఉన్న 556 పెండింగ్ ఇండ్ల కు కేవలం 91 ఇండ్లు మాత్రమే పూర్తిగా పూర్తి చేయబడి ఉన్నందున దీనిపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయగా కమిషనర్ రామారావు అందరు ఎమినిటీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మిగిలి ఉన్న 465 ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు.ఈ విషయమై ఎవరైనా సిబ్బంది అలసత్వం వహించిన యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.ఈ సమావేశంలో పురపాలక సంఘంలో గల ఎమినిటీ కార్యదర్శులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం.



నరసన్నపేట మే 6 మేజర్ న్యూస్ : "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" తలసముద్రం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నరసన్నపేట మండలం లోని లకిమేర , చల్లబంద, ఉటపేట, గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది., అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామస్తులకు గురువు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వారి జీవితం లో జ్ఞానమార్గంను అనుసరించ వలసిందిగా కోరడం జరిగింది.భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని , త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు.కార్యక్రమం లోత్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక - తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్, రాము, సింహాచలం, గోవిందా, చిన్న, తిరుమల, మౌనిక, రమేష్, సాయి లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాధంలో ఒకరు మృతి



కోటబొమ్మాళి, మే 6, మేజర్ న్యూస్: మండలం జాతీయ రహదారి జర్జంగి గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాధంలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే నరసన్నపేట నుంచి టెక్కలి వెలుతున్న జాతీయ రహదారిలో చిప్స్‌లోడుతో వస్తున్న ట్రాక్టర్ శ్రీ జగన్నాధపురం వెళ్ళేందుకు జర్జంగి గ్రామ సమీపంలో జంక్షన్ వద్ద ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా యుటర్న్ తీసుకోవడంతో అదే రహదారిలో ద్విచక్రవాహనం పై వస్తున్న జలుమూరు మండలం బావివలస గ్రామానికి చెందిన బొద్దల సింహాచలం (35), తన కుమారుడు జగన్మోహనరావులు బలంగా ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరిను 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందగా, కుమారుడు జగన్మోహనరావు చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

కోటబొమ్మాళి, మే 6, మేజర్ న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, అందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు ఆదేశించారు. మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు, పనితీరుపై ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న లిఫ్ట్ ఇరిగిగేషన్ పరిస్థితి వాటి పనితీరుపై అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 14 ఉన్నాయని తెలిపిన అధికారులు , వీటన్నిటినీ పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని అధికారులకు ఆదేశించారు. అధునీకరణ పనులు చేపట్టేందుకు ఎంతనిధులు అవసరమో ప్రతిపాధనలు తయారు చేయాలని సూచించారు. శ్రీపురం, కురుడు, పొడుగుపాడు, నారాయణవలస, కొత్తపేట, నారాయణపురం, చిన్నసాన, నిమ్మాడ, పోలవరం, సుబంద్రాపురం, మదనగోపాలసాగరం, ఎత్తిపోతల పథకానికి రూ. 12 కోట్ల వరకు నిధులు అవసరం ఉంటుందని మంత్రికి అధికారులు వివరించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని నిధులు మంజూలరు చేసే బాధ్యతనాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం



వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తొలి ప్రధాన్యత క్రమంలో మదనగోసాగరం పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించగా వాటికి రూ. 4.80 లక్షలు అవసరం ఉంటుందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో నీటి పారుదలశాఖ ఈఈ కె.వి. సుబ్రహ్మణ్యం, డిఇ కామరాజు, పందిరి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించాలి.

**కనీస వేతనం రూ .26,వేలు ఇవ్వాలి.**

**సిఐటియు నాయకులు సాగిన చిరంజీవి డిమాండ్**

చింతపల్లిమే6మేజర్ న్యూస్:- ఆశాకార్యకర్తలను కార్మికులు గా గుర్తించాలని, సిఐటియు నాయకులు సాగిన చిరంజీవి అన్నారు. చింతపల్లి మండలం లోతుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్ కు ఆశా కార్యకర్తలు, సి ఐ టి యు నాయకులతో కలసి ఆయన మంగళ వారం సమ్మె నోటీస్ అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు,ప్రాథమిక ఆరోగ్య ఉప-కేంద్రాల పరిధిలో గత 20 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలుగా విధులు నిర్వర్తించుతూ, పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నా రన్నారు.ఆశా కార్యకర్తలు గా అందించుతున్న సేవలను పరిగణనలోకి తీసుకొని, కార్మికులుగా గుర్తించి, కనీస వేతనంగా 26వేలరూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర సౌకర్యాలు కూడా కల్పించా లని కోరు తున్నామన్నారు అదేవిధంగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు గా(సి హెచ్ డబ్ల్యు) విధులు నిర్వర్తించుచున్న వారిని, ఆశా కార్యకర్తలుగా మార్పు చేయా లన్నారు. అలాగే ఒప్పంద జీవోలను విడుదల చేయా లని.నియామకాలు ప్రభుత్వ మే,చేపట్టాలని లేబర్ కోడ్స్ రద్దుచేయాలని,ఈ మేరకు చట్ట బద్ధమైన సౌకర్యా లు కల్పించాలన్న డిమాండ్ ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఈ నెల 20



వ తేదీ న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా కార్యకర్త లు అందరూ పాల్గొని,విజయ వంతం చేయాలన్నారు.అదే విధంగా నియామకాలన్నీ ప్రభుత్వమే చేపట్టాలని కోరుతున్నా మన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవ శాత్తు అనారోగ్యంతో ఆశా కార్యకర్త లు చనిపోతున్నారనీ,వీరికి ప్రభుత్వం గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ అన్నా రు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తల సమస్యలపై దృష్టి సారించి, సమస్య లను పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు. మజ్జి రాంబాబు. ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, రవణమ్మ, స్రవంతి తదితరులు పాల్గోన్నారు.

# రెండో రోజు185 మంది రోగులకు పరీక్షలు

అరకులోయ,మే 6,మేజర్ న్యూస్:

మండలంలోని బోడిగుడ గిరిజన గ్రామంలో రెండో రోజు మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 185 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోడిగుడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో ఊహించిన దానికంటే రెట్టింపుగా రోగులు హాజరై పరీక్షలు జరిపించుకున్నారు. డాక్టర్ రవి శంకర్ నేతృత్వంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధి పట్టాసి.చలపతిరావు విలేకరులతో మాట్లాడుతూ మొదటి రోజు ఎండపల్లి వలసలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి 200 మంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశామన్నారు.రెండో రోజు బోడిగుడ గిరిజన గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరం మాదిరిగానే మూడోరోజు



పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన రణజిల్లేడు గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి రోగులకు ఆరోగ్య సేవలు అందజేయనున్నట్టు ఆయన తెలిపారు.మానవతా దృక్పథంతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను ఈ ప్రాంతం రోగులు సద్వినియోగం చేసుకోవాలని పట్టాసి.చలపతిరావు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు నారాయణ,జగ్గీవన్ రావు, సునీల్ కుమార్, దైవ సేవకుడు ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



కోటబొమ్మాళి, మే 6, మేజర్ న్యూస్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించాలని, నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులు మంత్రి పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి



కోటబొమ్మాళి, మే 6, మేజర్ న్యూస్: వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు రూ. 7,71,067 లక్షలు చెక్కులను తొమ్మిది మంది లబ్ధిదారులకు మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యంచేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధి దారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## యోగతో పరిపూర్ణ ఆరోగ్యం..



డుంబ్రిగుడ, మే 6 మేజర్ న్యూస్ :- యోగ తోనే పరిపూర్ణ ఆరోగ్యమని స్థానిక గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం యోగ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ వల్ల అనేక లాభాలు ఉన్నాయని ఆమె చెప్పారు. గ్రంథాలయం దేవాలయం తో సమానం అని ప్రతి విద్యార్థి, విద్యార్థిని మరింత విజ్ఞానం పెంపొందించేందుకు గ్రంథాలయానికి తప్పనిసరిగా ఆశ్రయించాలని ఆమె చెప్పారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి.



దుంబ్రిగుడ,మే6, మేజర్ న్యూస్:-

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆస కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సమ్మె నోటీసును స్థానిక వైద్యాధికారికు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించి కనీస వేతనం రూ 20000 లు ఆశ కార్యకర్తలకు చెల్లించాలని డిమాండ్. దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెలో కార్మికులు ఆశ కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి.. చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత




చింతపల్లి మే 6 మేజర్ న్యూస్ :- గ్రామములోని ప్రజల త్రాగునీరు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత తెలిపారు. ఈ మేరకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలపై దృష్టిసారించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని, గ్రామ ప్రజలకు త్రాగునీరు సమస్య లు లేకుండా/రాకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీరోజు గ్రామంలోని మంచినీటి ట్యాంకర్ ల ద్వారా త్రాగునీరు ను సరఫరా చేస్తున్నామని, నీటిని వృధా చేయకుండా, సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు



అనకాపల్లి ప్రతినిధి, మే 06, మేజర్ న్యూస్ : గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి కమిటి సమావేశం కలెక్టరేట్ లోనిన తన ఛాంబర్ లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం 1994 ను కఠినంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లా లో ప్రస్తుతం లింగనిష్పత్తి 1000మంది బాలురు, 972 బాలికలుగా ఉందని, లింగ నిష్పత్తి సమానంగా ఉండేందుకు చర్యలు చేపట్టాలని. లింగ నిష్పత్తి మండలాల వారీగా సమీక్షిస్తూ తక్కువగా ఉన్న మండలాల సిడిపివోలు మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని సూచించారు. బాలికలను కాపాడుకోవాలని, వారిపై వివక్ష చూపకూడదని తెలిపారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. ఏ లేబరేటరీగాని, స్కానింగ్ కేంద్రం గాని గర్భస్థ పిండం లింగాన్ని తెలిపే ఉద్దేశ్యంతో చేయరాదని, చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయిల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడశిశువు అని తెలిసి గర్భస్రావాలు చేయించడం వంటి సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబరుకు లేదా ఆన్లైన్ గ్రీవియన్స్ (%జూఎజూఅస్.ఖజూ.స్త్రశీజ.ఱఅ%) ద్వారా తెలియజేయవచ్చని చెప్పారు. ఆడపిల్ల విలువ కట్టలేనిదని ఆడపిల్ల రక్షణ బాధ్యత మనదే అని అన్నారు. ఎఎన్ఎమ్, ఆశాలు గృహ సందర్శనాల ద్వారా ఆడపిల్లల సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. నూతన వధూవరులకు, గర్భవతిక, అత్త మామలకు దీనిపై అవగాహన కల్పించాలని డిఆర్ఓ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శాంతి ప్రభ మాట్లాడుతూ జిల్లాలో 73స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. కొత్తగా 03 కేంద్రాలు గుర్తింపు కొరకు, రెండు కేంద్రాలు రెన్యువల్ కొరకు, ఒక కేంద్రం మోడిఫికేషన్ కొరకు ధరఖాస్తులు వచ్చాయన్నారు. స్కానింగు కేంద్రాలను మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. డెకాయ్ ఆపరేషన్ కూడా చేపడుతున్నట్లు తెలిపారు. బాలికలు సంరక్షణపై ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మోహన్ రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు బాలాజీ, కె.వి.జ్యోతి, డి ఐ ఓ, ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# రమేష్ అండ్ శేఖర్ మెమోరియల్ కప్ విజేత టెక్కలి...



నరసన్నపేట మే 6 మేజర్ న్యూస్: నరసన్నపేట కళాశాల మైదానంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు ఆధ్వర్యంలో రమేష్ అండ్ శేఖర్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కప్ టెక్కలి టీం గెలుచుకుంది. 28 టీములు పాల్గొన్న ఈ పోటీలలో రన్నర్ గా బోరవానిపేట టీం నిలిచింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ సీనియర్ క్రికెట్ క్రీడాకారులు టోర్నమెంట్ నిర్వహణకు చాలా శ్రమ పడ్డారని వారిని అభినందించారు. టెక్కలి నరసన్నపేట పట్టణాలలో క్రికెట్ క్రీడాకారులు పోటీ తత్వంతో ముందుకు సాగే వారిని, ఆనాటి నుండి నేటి వరకు ఈ పరంపర కొనసాగుతుందని అన్నారు. రమేష్, శేఖర్ సీనియర్ క్రికెట్ క్రీడాకారులుగా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, క్రీడాకారులను తీర్చిదిద్దారని వారి ఆట జనరంజకంగా సాగేదని చిట్టిబాబు అన్నారు. నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ కోచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అందరూ వినియోగించుకోవాలని సూచించారు. విన్నర్ గా నిలిచిన టెక్కలి టీంకు రమేష్ అండ్ శేఖర్ కుటుంబ సభ్యులు, ముఖ్య అతిథులు క్రికెట్ కప్, ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణంనాయుడు, విశ్రాంత ఎంఈఓ చంద్రశేఖర్, విశ్రాంత పిడి గోపి , వేణు రాము శ్రీను, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# చీకటి రహిత వార్డుగా 48వ వార్డును తీర్చిదిద్దుతున్న కార్పొరేటర్

అక్కయ్యపాలెం మే 6 మేజర్ న్యూస్

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో 48వ వార్డును చీకటి రహిత వార్డుగా తీర్చిదిద్దరమే లక్ష్యమని జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు. వార్డుల గల ఇందిరానగర్ -3, ఇందిరానగర్ -4,ఇందిరానగర్ -5 ప్రాంతంలో వీదిపాలు వెలగడం లేదని గతంలో విద్యుత్ దీపాలు వెలగకపోవడం గుర్తించామని ఈ విషయంపై తక్షణమే అధికారులతో ఫోన్లో సంప్రదించి సమస్య పరిష్కారం చేయాలని కొరమన్నారు. ఈ విషయంపై సోమవారం జీవీఎంసీ ఎలక్ట్రికల్ డిఈ బాబురావు,ఏఈ అర్చన ఆధ్వర్యంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా పగటి నుంచి రాత్రి వరకు నేరుగా వార్డులో పర్యటన చేశారు. ఈ సందర్భంగా పై ప్రాంతాలలో జీవీఎం ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు.మరి కొన్ని చోట్ల విద్యుత్ దీపాలను మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ చీకటి రహిత వార్డుగా 48వ వార్డును తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రతిరోజు వార్డులో పర్యటించి వెలగని వీధి దీపాలు గుర్తించి అధికారులు సమన్వయంతో మరమ్మతులు చేయించి, కొన్నిచోట్ల నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ విషయమై సోమవారం జీవీఎంసీ ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి మరమ్మత్తులు చేయడం జరిగిందని,మరికొన్ని చోట్ల నూతన దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గెలిచిన రోజు నుంచి నేటి వరకు ప్రతిరోజు గుడ్ మార్నింగ్ గంగల కార్యక్రమంతో ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. వార్డు ప్రజల సమస్యపై స్పందించి సమస్య పరిష్కారం చూపిన జీవీఎంసీ ఎలక్ట్రికల్ డిఈ బాబురావు,ఏఈ అర్చనకు వార్డు ప్రజలు తరపున గంకల కవిత అప్పారావు యాదవ్



అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని,వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తక్షణమే తన సంప్రదించాలన్నారు. వార్డు ప్రజల సమస్యలపై గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కారం చూపుతున్న గంకల కవిత అప్పారావు యాదవ్ ను వార్డు ప్రజలు అభినందించారు.

# టిడిపికి కట్టబెట్టిన స్థలాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

## ఏకపక్షంగా కేటాయింపులు చేసిన కలెక్టర్ పై విచారణ జరపాలి.



అనకాపల్లి, మే 6, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయానికి అనకాపల్లి పట్టణంలోని కొత్తూరు సర్వేనెంబర్ 608/10 లో రెండు ఎకరాల స్థలాన్ని 36 సంవత్సరాలకు సంవత్సరానికి ?1000 ఎకరం చొప్పున కేటాయింపు చేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు తో కలిసి ఆయన మంగళవారం పరిశీలన చేశారు. కోట్లాది రూపాయలు విలువగల ఈ ప్రభుత్వం స్థలాలను కేవలం ఎకరాను సంవత్సరానికి 1000 రూపాయలకే లీజు పేరుతో 36 సంవత్సరాల కట్టబెట్టడం అంటే ప్రజాధనాన్ని అధికార పార్టీకి అప్పనంగా కట్టబెట్టడమేనని దుయ్యబట్టారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు గాని, అధికారులు బంగ్లాలకు కానీ, ఆట స్థలాలకు గాని స్థలాలు లేక ఈరోజు అద్దె భవనాల్లో తలదాచుకునే పరిస్థితి ఉన్నదని ఈ నేపథ్యంలో వాటికోసం కేటాయింపులు చేయాల్సిన ప్రభుత్వ అధికారులు ప్రభు భక్తిని చాటుకోవడం కోసం టిడిపి జిల్లా కార్యాలయానికి స్థలాలని అప్పజెప్పడం అంటే అంతకంటే దుర్మార్గం మరొక లేదని దుయ్యబట్టారు. వెంటనే ఈ కేటాయింపులపై సమగ్ర విచారణ చేయాలని, సీసీఎల్ఏ అధికారులు జోక్యం చేసుకొని కలెక్టర్ పై విచారణ చేయాలని, ఇటువంటి ప్రభుత్వ స్థలాలను అధికార పార్టీ కట్టబెట్టిన కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వందల కోట్ల రూపాయలు పడగెత్తిన టిడిపికి ప్రభుత్వ స్థలాలను కేటాయించడం అంటే అంతకంటే దారుణం మరొకటిలేదని అన్నారు. జిల్లాలోని అనకాపల్లి పట్టణంలో సైతం ఇల్లు లేని నిరుపేదలు వేలాది మంది ఉన్నారని వారికి 60 గజాలు స్థలాన్ని కేటాయించమంటే కేటాయించే పరిస్థితి ఈరోజు అధికారులు గాని, ప్రభుత్వం గాని చేయలేదని అటువంటిది ఎకరాలకు ఎకరాలు పార్టీ కార్యాలయాలకు ఏ విధంగా అప్ప చెప్తారని ఆయన అన్నారు. కేటాయించిన ఈ స్థలంలో గతంలో కోర్టు సముదాయం కానీ ఇతర ఇతర అవసరాల కోసం లక్షల రూపాయలతో గ్రావెల్ ను వేసి చదును చేసిన స్థలాలని ఈ రకంగా అధికార పార్టీ సొంత కోసం ఏ విధంగా ఉపయోగించుకుంటుందని ప్రశ్నించారు. ప్రయివేటు సంస్థలుగాని, వ్యక్తులకు గాని స్థలాలు కేటాయించాలంటే రాష్ట్రస్థాయిలో క్యాబినెట్ స్థాయి, సిసిఎల్ఏ స్థాయిలో నిర్ణయాలు చేయాల్సింది పోయి ఒక కలెక్టర్ ఇటువంటి నిర్ణయాలను ఏ విధంగా తీసుకుంటారని ప్రశ్నించారు. ఇటువంటి కేటాయింపులు చేయకూడదని గతంలో సుప్రీంకోర్టు గైడ్లైన్స్ సైతం ధిక్కరించి కలెక్టర్ వ్యవహరించడం ప్రభుభక్తిని చాటుకోవడమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ లీజులు రద్దు చేయాలని చేయకపోతే దీని పై సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని ఆయన హెచ్చరించారు.

### అభాగ్యులకు అండగా

## మాతృభూమి సేవా సంఘం సేవలు




గాజువాక, మే 6, మేజర్ న్యూస్

విశాఖపట్నం జిల్లా గాజువాక లో డిజేర్ సొసైటీ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రాస్తుల పిల్లల కోసం, ఆశ్రమం నిర్వాహకులు విన్నపం మేరకు వేసవి శిక్షణ తరగతుల నిర్వహణ కోసం మాతృభూమి సేవా సంఘం దాతలు సహకారం తో మంగళవారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మాతృభూమి సేవా సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు అలక రాజు మాట్లాడుతూ ఎవ్వరికి ఎటువంటి కష్టం వచ్చిన మా దృష్టికి రాగానే మానవత్వం తో సహాయం చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐ గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రము లో మా దృష్టిలోకి వచ్చిన సమస్యలను సంఘం దాతల సహాయంతో పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేయడానికి సహాయం చేస్తున్న దాతలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ నిర్వాహకులు లక్ష్మణ్ మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే స్పందించి మానవత్వం తో సహాయం చేసి నిత్యావసర సరుకులు అందించిన మాతృభూమి సేవా సంఘం వారికీ మిగతా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు మా సొసైటీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో నిలకంఠ ప్రసాద్, విరభద్ర రావు, సత్యం నారాయణ, నీలిమ, ఆనంద్,దేవుపల్లి సీతారాం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

### కుట్టు మిషన్ల స్కీంలో

## అవకతవకలపై దర్యాప్తు చేపట్టండి

### -వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు సలాది అప్పలనాయుడు



పాచిపెంట, మే 6, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుట్టు మిషన్ల పంపిణీలో జరిగిన అవినీతిపై దర్యాప్తు చేపట్టాలని సాలూరు నియోజకవర్గ వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు సలాది అప్పలనాయుడు స్థానిక తాసిల్దార్, ఎంపీడీవోలకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్టి మిషన్ల పంపిణీకి సంబంధించి మొదటిగా 100 కోట్లతో ప్రతిపాదనలు చేయడం జరిగిందిని, అయితే అమాంతరంగా ఆ ప్రతిపాదనలను 257 కోట్లకు పెంచుతూ టెండర్ ను పెంచడం జరిగిందన్నారు. ఈ పథకంలో పూర్తిగా అవకతవకులు జరిగే అవకాశం ఉన్నదని కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయకుండా లబ్ధిదారులకు ఉపకరణాలు అందించకుండా అందించినట్లుగా ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. కావున పార్టీ ఆదేశాల మేరకు దీనిపై దర్యాప్తు చేయవలసిందిగా మండల అధికారులను ఆయన కోరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పార్టీ ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, బీసీ నాయకులు మజ్జి వెంకట్రావు, బూర వెంకన్న తదితరులు ఉన్నారు

### ఘనంగా శ్రీ పోలమాంబ

## అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



ఆరిలోవ, మే 6, మేజర్ న్యూస్

జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవం మంగళవారం మేళతాళములతో వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆహ్వానం మేరకు విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు. ఆయనతోపాటు ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు, ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు, కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారికి గ్రామస్తులు సారి తీసుకొచ్చారు. అనంతరం హనుమంతువాకు వరకు సారీ తో ఊరేగింపుగా బయలుదేరారు. ఆలయ ప్రాంగణం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులతో ఆలయం కళకళలాడింది.

## కౌమా ర దశ బాల, బాలికలకు పౌష్టికాహారం అందించాలి



సీతంపేట మే 6మేజర్ న్యూస్

కౌమార దశ బాలబాలికకు సరైన పౌస్తాకాహారం అందిం చాల ని తద్వారా వారి ఎదుగు దలకు దోహద పడుతుందని శ్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్‌జాయింట్ డైరెక్టర్ (ఆర్ జె డి)చిన్మయదేవి హితవు పలికారు. సోమవారం సోమగండిలో ఎర్రకువ్వారిగూడ, అక్కన్నగూడ గ్రామాలకు చెందిన కిషోర్ బాలికల వేసవి శిక్షణా తరగతులను ఆమె పరిసీలించారు. పౌష్టికాహారం తోపాటు వివిధ దశల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్త లు గూర్చి ఆర్ జె డి చిన్మయదేవి కిషోర బాలికలకు వివరించారు. మే 2నుండి జూన్ 10వరకూ వేసవి శిక్షణా తరగతులు జరుగు తాయని సీడిపి ఓ రంగలక్ష్మి వివరించారు ఈ కార్యక్రమం లో మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కనక దుర్గ, సోమగండి సూపర్ వైజర్ లావణ్య, అంగన్వాడీ పరిమళ,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

### తుక్కు దుకాణంలో భారీగా

## మంటలు ఎగిసిపడిన అగ్నికీలలు



పరవాడ, మే 6, మేజర్ న్యూస్: తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న బ్యాంక్ కాలనీ వద్ద తుక్కు దుకాణంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ తుక్కు దుకాణంలో ఈ ప్రమాదం రెండోసారి జరిగిందని అగ్నిమాపక శాఖ అనుమతులు గాని రెవెన్యూ, కార్మిక శాఖ నుండి ఏ విధమైన అనుమతులు లేవని ఇలాంటి దుకాణాల వలన ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రమైన కాలుష్యం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని గని శెట్టి ఆరోపించారు. సమగ్ర విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## 9న పార్వతీపురంలో జాబ్ మేళా



గరుగుబిల్లి, మే6, మేజర్ న్యూస్: ఎం ఎస్ ఎం ఈ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువ కులకు ఈనెల 9వ తేదీన పార్వతీ పురం భాస్కర్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ అవకాశాలు కొరకు ఇంట ర్వ్యూలు నిర్వహించడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.పదవ తరగతి పైబడి చదువుకున్న నిరుద్యోగ యువతీ,యువకులకు ఎం ఎస్ ఎం ఈ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు.ఈ మేరకు పార్వతీపురం భాస్కర్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న జాబ్ మేళాకు అధిక సంఖ్యలో మండలము నుంచి హాజరుకావాలని ఎంపీడీవో పైడితల్లి కోరారు.

# విద్యాకుసుమాలకు 'ప్రశంసల' పట్టాభిషేకం

**'పది'లో మెరిసిన విద్యార్థులకు హెూంమంత్రి ఘన సన్మానం**

**సృజన, నైపుణ్యంతోనే చిన్నారుల భవితకు వెలుగు**

**ప్రభుత్వ పాఠశాలల చిన్నారులను మరింత ప్రోత్సహించాలన్నదే ధ్యేయం**



నక్కపల్లి, మే 6: హెూంమంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో విద్యాకుసుమాలకు ప్రశంసల పట్టాభిషేకం జరిగింది. 'పది' ఫలితాల్లో మెరిసిన విద్యార్థులను ఆమె ఘనంగా సన్మానించింది. పాయకరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తమ ప్రతిభను గుర్తించి సత్కరించింది. నక్కపల్లిలోని హెూంమంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'విద్యాకుసుమాల అభినందన' కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హెూం మంత్రి వంగలపూడి అనిత, 101 మంది మెరుగైన ప్రతిభ చూపిన పదోతరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో 50 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని. ప్రభుత్వ పాఠశాలలే నిజమైన శిక్షణ మందిరాలని.. ఉపాధ్యాయులు కనిపించే దేవుళ్లు" అని పేర్కొన్నారు. తాను కూడా ఉపాధ్యాయురాలిగా తన జీవితం ప్రారంభమైన విధానాన్ని ప్రస్తావించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. విద్యారంగం పట్ల తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతేగాక, విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి నాయకత్వంలో విద్యావ్యవస్థలో జరుగుతున్న సంస్కరణలను హెూంమంత్రి అనిత ప్రశంసించారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి ప్రశ్నలకు ఉత్సాహంగా సమాధానాలిచ్చారు. విద్యార్థులందరితో కలిసి కలిసి భోజనం చేసి ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. విద్యాకుసుమాలను గుర్తించి వారి కృషి, వారి వెనక తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కఠోర శ్రమను గౌరవించి ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని హెూంమంత్రి అనిత వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఈ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంకల్పించినట్టు ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమము లో అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి,ఉప విద్యాశాఖ అధికారి,ఎమ్.వి.ఓ లు సంబందిత అధికారులు పోల్గొన్నారు.

## సీతంపేట నేడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించునున్న ఎమ్మెల్యే జయ కృష్ణ



సీతంపేట మే 6మేజర్ న్యూస్

గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు సీతంపేట మండలంలో వివిధ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో బుధవారం పాల్గుంటారు. సీతంపేట మండలం మల్లి గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభ కార్యక్రమంలో పాల్గుంటారు. జిల్లేడుపాడు గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభ కార్యక్రమంలో పాల్గుంటారు. అలాగే శంభం గ్రామంలో జల జీవన మిషన్ పథకం కింద వాటర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గుంటారు. వాభ గ్రామంలో జల జీవన మిషన్ పథకం కింద వాటర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు

## తల్లికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు.



సీతానగరం/బలిచి పేట మే 7 మేజర్ న్యూస్ ......నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగిజోగారావు ఆయన తోబుట్టువులు బలిజీపేట మండలం జెడ్పీటీసీ సభ్యులు రవికుమార్, చీలకలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అలజంగి సుందరరావు, మాజీ ప్రిన్సిపాల్ అలజంగి దాసు మాతృమూర్తి కీర్తిశేషులు సంతోషమ్మ స్వర్గస్తులై 3ఏళ్లు గడుస్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు కుటుంబ సభ్యులు అందరితో కలిసి చిలకలపల్లి గ్రామంలో గల అమ్మ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుటుంభంతో పాటు వారి తోబుట్టువులు, రక్త బందువులు, కుటుంబ సభ్యులు, వైసిపి ప్రజా ప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు**



పార్వతీపురం,కొమరాడ,మే 06 మేజర్ న్యూస్ :

క్షేత్రస్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. కె.ఆర్.బి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించి ఆశాడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రిలో మరియు క్షేత్ర స్థాయిలో వైద్య సేవలపై ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. ఆశాడే అజెండా అంశాలపై సమీక్షించారు.ఐదేళ్ల లోపు పిల్లల్లో వయస్సుకు తగ్గట్టుగా వారి ఎదుగుదల తీరును గమనించాలని,ఏవైనా లోపాలను,వ్యాదులను గుర్తిస్తే జిల్లా సత్వర చికిత్స కేంద్రానికి(డిఈఐసి) రిఫర్ చేయాలన్నారు.ఇవ్వబడిన ఐఈసితో గర్భిణీలు,బాలింతలకు ఆరోగ్య సూత్రాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గిరిశిఖర గర్భిణీలను కాన్పు తేదీకి నెల ముందుగానే వసతి గృహంలో(వైటిసి) చేర్చాలన్నారు. ఇ-ఆశా యాప్ లో కొత్తగా పొందు పర్చబడిన సర్వే రికార్డ్స్ పై పునఃచరణ చేశారు.సర్వే వివరాలు పక్కగా నివేదించాలన్నారు.గ్రామాల్లో ఫీవర్ సర్వే ద్వారా జ్వరాలను సకాలంలో గుర్తించాలన్నారు. ఎన్సీడీ సర్వే పారదర్శకంగా చేపట్టి దీర్ఘకాలిక రోగులను గుర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా బి.శామ్యూల్,డా గణేష్ పట్నాయక్,డెమో సన్యాసిరావు,సిహెచ్ఓ బంగారుబాబు,సిసి శ్రీనివాసరావు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య సర్వేలు పక్కాగా నిర్వహించాలి



**మక్కువ,మే 6, మేజర్ న్యూస్) :** ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతీ ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించి సర్వే పక్కగా చేపట్టాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి జగన్ మోహనరావు స్పష్టం చేశారు. మంగళవారం నాడు మండలంలో మక్కువ, శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వం నిర్వహించే సర్వేలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆరోగ్య సేవలు అందుతున్న తీరుపై, ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించి ప్రగతి నివేదికలను పరిశీలించారు. కొత్తగా నివేదించిన ఆశా సర్వే రికార్డ్స్ పై ఏమేరకు పరిజ్ఞానం ఉందో గమనించారు. ప్రతీ గ్రామానికి సంబంధించి ఇంటింటి సర్వే,గర్భిణీ నమోదు, కాన్పు వివరాలు, కుటుంబ నియంత్రణ, సంక్రమిత ,అసంక్రమిత వ్యాధులు నమోదు చేయాలన్నారు. బాల్యంలో పిల్లల ఆరోగ్య సంరక్షణ,ఎదుగుదల క్రమంలో ఆరోగ్య సమస్యలు, లోపాలు ముందుగానే గుర్తించడంపై దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో జ్వరాలు గుర్తించడంలో జాప్యం ఉండరాదని ఫీవర్ సర్వే పక్కగా చేపట్టాలన్నారు. దోమల నివారణకు ప్రస్తుతం కొనసాగుతున్న ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో జరిగేలా పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే సత్వరమే తెలిజేయడంలో ఆశ కార్యకర్తలు క్రియాశీలకంగా ఉండాలన్నారు. ఓఆర్ఎస్, మందులు అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలు మెరుగైన వైద్య సేవలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ , జి హరికృష్ణ , డాక్టర్ , ఎంవి కిరణ్ కుమార్ ,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు , సూపర్వైజర్స్ నిర్మల, రాజశేఖర్, విజయలక్ష్మీ,రత్నం ,సరస్వతి వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అగ్రిగోల్డు ఆస్తుల సమగ్ర సర్వే



**విజయనగరం కలెక్టరేట్, మే 06 , మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అగ్రిగోల్డుకు సంబంధించిన ఆస్తులను సమగ్రంగా సర్వేచేసి పూర్తి వివరాలను అందజేయాలని జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఇన్ఛార్జి కలెక్టర్ ఛాంబర్లో మంగళవారం జరిగింది. జిల్లాలోని నాలుగు మండలాల్లో ఉన్న అగ్రిగోల్డు ఆస్తులు, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆస్తుల సంరక్షణకు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. అగ్రిగోల్డు ఆస్తుల సర్వేను పూర్తి చేసి, వాటి వాస్తవ విలువను లెక్కించాలని ఇన్ఛార్జి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సిఐడి డిప్యూటీ సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.ఎన్.భూపాల్, విజయనగరం, బొబ్బిలి ఆర్డిఓలు డి.కీర్తి, రామ్మోహన్, నాలుగు మండలాల తాహసీల్దార్లు, వివిధ శాఖల ప్రతినిధులు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.